




www.aksharamtelugudaily.com

సుఖల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 5 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 302 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


### తెలంగాణ కేబినెట్ సమావేశం..

ఎస్సీ వర్గీకరణకు ఆమోదం



# బీసీలకు 42% సీట్లు

-స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఇస్తాం
-చట్టపరంగా అవకాశం లేకపోయినా మేము సిద్ధం
-బీఆర్ఎస్, బీజేపీ 42 శాతం ఇచ్చేందుకు సిద్ధమా?
-బీఆర్ఎస్ సర్వే ప్రకారం రాష్ట్రంలో బీసీలు 51 శాతమే
-మా సర్వే ప్రకారం 56.33 శాతం ఉన్నారు
-వారి సర్వేలో ఓసీలు 21%, మా సర్వేలో 15.79%
-శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన
-కులగణను ఏకగ్రీవంగా ఆమోదించిన సభ
-ఎస్సీ వర్గీకరణ అమల్లో దేశంలో మేమే ముందు
-సుప్రీంకోర్టు తీర్పునాడే మాటిచ్చాం.. నిలబెట్టుకున్నాం
-రాజకీయ జీవితంలో ఆత్మసంతృప్తినిచ్చిన రోజు ఇది
-ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ తరపున 42 శాతం సీట్లు ఇస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శాసనసభ వేదికగా ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉందన్నారు. ఒకవేళ చట్టపరంగా అంత శాతం రిజర్వేషన్లు కల్పించలేని పరిస్థితి ఏర్పడితే.. తమ పార్టీ మాత్రం 42 శాతం సీట్లు ఇస్తుందని స్పష్టం చేశారు. తమ పార్టీలాగే బీఆర్ఎస్, బీజేపీ కూడా బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయా? అని సవాల్ చేశారు. చిత్తశుద్ధి ఉంటే ఇదే శాసనసభ నుంచి

# ఎస్సీ వర్గీకరణకు సై

మాదిగలకు 9%.. మాల, ఉప కులాలకు 5%.. ఇతరులకు
1%క్రీమీలేయర్ సిఫారసును తిరస్కరించిన ప్రభుత్వం
సుప్రీంకోర్టు తీర్పు తర్వాత వర్గీకరణను అమలు
చేసిన మొట్టమొదటి రాష్ట్రంగా నిలిచిన తెలంగాణ
మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం.. సుదీర్ఘ చర్చ
వారం పది రోజుల్లో గెజిట్ నోటిఫికేషన్‌కు కసరత్తు
సుప్రీం తీర్పిచ్చిన గంటన్నరలోనే
సీఎం స్పందించారు: దామోదర



**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలోని ఎస్సీలను 3 గ్రూపులుగా విభజిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్డు కులాల్లో సంఖ్యాపరంగా అధికంగా ఉన్న మాదిగ, ఉప కులాలకు 9% రిజర్వేషన్లు ఖరారు చేసింది. మాల, ఉప కులాలకు 5%బీ అత్యంత వెనకబడిన బుడ్గ జంగం తదితర కులాలకు ఒక శాతం రిజర్వేషన్‌ను కేటాయించింది. ఈ మేరకు ఎస్సీ వర్గీకరణపై నియమించిన

# రాహుల్ అర్బన్ నక్సల్!

దేశంపై యుద్ధాన్ని ప్రకటించారు
గుడిసెల్లో పేదలతో ఫొటోలు దిగే
వాళ్లకు ఆ పేదల బాధలు అర్థం కావు
50 ఏళ్లలో 'గరీబీ హఠావో' కాలేదు
మేం పదేళ్లలో 25 కోట్ల మందిని
పేదరికం నుంచి బయటకు తెచ్చాం: మోదీ
చైనా దురాక్రమణపై రాహుల్‌వి తప్పుడు ఆరోపణలు..
రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
రాహుల్‌పై సభాహక్కుల నోటీసు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 (అక్షరం న్యూస్)**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మంగళవారం ఆయన లోక్‌సభలో మాట్లాడుతూ..

### పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు

# నోటీసులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (అక్షరం న్యూస్):**
ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.
2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలంటూ ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ ఈ వ్యవహారం ముందుకు జరగలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంలో

### నేడే ఢిల్లీ అసెంబ్లీ

# ఎన్నికలు

-క్లైమాక్స్‌కు చేరిన హస్తిన రాజకీయ పోరు
-గెలుపుపై కమలం ఆశాభావం
-అనూహ్యంగా పుంజుకున్న కాంగ్రెస్
-అధికారం నిలుపుకోడానికి ఆప్ అష్టకష్టాలు
-ఈవీఎంలలో తీర్పు నిక్షిప్తం చేయనున్న ఓటర్లు



### తెలంగాణ సచివాలయానికి

# బాంబు బెదిరింపు..



# పేదల ఇండ్లను కూలుస్తాం అంటే ఊరుకోను.

### ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (అక్షరం న్యూస్):**
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అధికార పార్టీ ఉండి ఆయన వ్యవహరిస్తున్న తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యేగా ప్రజల పక్షాన ఉంటూ ఆయన నియోజకవర్గంలో ప్రభుత్వ అధికారులు చేపట్టిన కూల్చివేతలను అడ్డుకుంటున్నారు. ఇటీవల కాలంలో ఖైరతాబాద్‌లో అక్రమనిర్మాణాలను జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేస్తుండగా దానం అడ్డుకుని హల్‌చల్ చేసిన విషయం తెలిసిందే. అధికారులకు మాస్ వార్నింగ్ ఇవ్వడం.. ఆ వీడియోలు కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా కూడా మారాయి. ఇప్పుడు మరోసారి పోలీసులు, హైడ్రాను ఉద్దేశించి దానం చేసిన కామెంట్స్ రచ్చకు దారి తీశాయి. అంతే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోకు సంబంధించి ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు కూడా సంచలనంగా మారాయి.
దానం వ్యాఖ్యలు ఇవీ..
"నేను పోలీసులతో, హైడ్రా విషయంలో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదు. మా ఏరియాకు వస్తే ఊరుకునేది లేదని రంగనాథ్‌కు





# తీన్మార్ మల్లన్నకు షాక్..

### డీజీపీకి ఫిర్యాదు చేసిన రెడ్డి సంఘం నేతలు..

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై రెడ్డి సంఘాల నేతలు మండిపడుతున్నారు. తమ కులాన్ని దూషించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ

### తెలంగాణ జిల్లా కోర్టులకు జడ్జిల

# నియామకం

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (అక్షరం న్యూస్):**
తెలంగాణలో జిల్లా కోర్టులకు జడ్జిలను హైకోర్టు నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని 30 జిల్లాలకు జిల్లా జడ్జీలను నియమిస్తూ హైకోర్టు నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించేలా పలు జిల్లాలకు జడ్జిలను హైకోర్టు నియమించింది. ఈ మేరకు వారికి కీలక ఆదేశాలు జారీ చేసింది.



# బీసీలకు 42% సీట్లు

ఆ రెండు పార్టీలు బీసీలకు మాట ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కులగణన సర్వేపై మంగళవారం శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. బీజేపీ సభ్యుడు పాయల్ శంకర్‌ను అపోహల సంఘం మాట్లాడిస్తున్నట్లు కనిపిస్తోందంటూ పరోక్షంగా బీఆర్ఎసనుద్దేశించి వ్యాఖ్యానించారు. “2011 జనగణన ప్రకారం రాష్ట్రంలో 3,50,03,674 మంది జనాభా ఉంటే.. వీళు (బీఆర్ఎస్) చేపట్టిన ఇంటెన్సివ్ హౌస్ హోల్డ్ సర్వే ప్రకారం 3,68,76,544గా తేలింది. ఇదే డాక్యుమెంట్‌లోని పేజీ నంబర్ 33లో ఓసీలు 21 శాతంగా ఉన్నారు. కానీ, మా సర్వేలో ఓసీల శాతం పెరిగిందంటున్నారు. పాయల్ శంకర్ మంచోడే. కానీ, వెనుక ఉన్నోళ్లు (బీఆర్ఎస్) ఏది చెబితే అది వింటున్నట్లున్నారు? వాళ్ల లెక్క ప్రకారం.. బీసీలు 1,85,61,856 మంది అంటే... 51 శాతం. ఓసీలు 78,12,858 మంది అంటే 21 శాతం. ఎస్సీలు 63,60,158 మంది అంటే 18 శాతం. ఎస్టీలు 36,02,288 మంది అంటే 10 శాతం. మా ప్రభుత్వ లెక్కల ప్రకారం.. బీసీ జనాభా 56.33 శాతం. అంటే ఈ రోజు బీసీలు పెరిగారా? తగ్గారా? ఓసీలను వాళ్లు 21 శాతంగా చూపిస్తే.. మా సర్వేలో 15.79 శాతంగా తేలింది. ఓసీలు పెరిగినట్లా? బీసీలు పెరిగినట్లు వాస్తవాలను తెచ్చి సభలో పెట్టాం” అని సీఎం అన్నారు.

సభను తప్పుదోవ పట్టిస్తున్నారు..

గత బీఆర్ఎస్ ప్రభుత్వ సర్వే డాక్యుమెంట్‌లో నాలుగు కేటగిరీలనే చూపించారని, ముస్లిం మైనారిటీలను చూపించలేదని సీఎం రేవంత్ తెలిపారు. “సభను తప్పుదోవ పట్టిస్తే ఎలా? వారి డాక్యుమెంట్ అధికారికమా? కాదా? అనేది అక్కడ మంత్రులుగా పని చేసినవారుచెప్పాలి. మా సర్వేలో చెప్పిన సమాచారాన్ని మొత్తం మేము ఓన్ చేసుకుంటున్నాం. వంద శాతం ఈ సర్వేను మేము బాధ్యతగా తీసుకుంటున్నాం” అని సీఎం చెప్పారు. ఇంత సమగ్రంగా ప్రభుత్వం సర్వే చేస్తే.. మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, పద్మారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, ఎంపీ డీకే అరుణ వివరాలు ఇవ్వలేదని ముఖ్యమంత్రి తప్పుబట్టారు. పైగా తప్పుడు లెక్కలు తెచ్చి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. “1931 మాత్రమే కాదు.. ప్రతి పదేళ్లకోసారి జనగణన చేశారు. 2014లో నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక 2021కు సంబంధించిన జనగణన చేపట్టడం లేదు. బలహీన వర్గాలకు హక్కులు ఇవ్వడం బీజేపీకి ఇష్టం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో ఎప్పుడూ ఆగని జనగణనను ఎందుకు ఆపారు? అందుకే జనగణన చేపట్టాలని, అందులో కులగణనను కూడా చేపట్టాలంటూ మా పార్టీ నేత రాహుల్‌గాంధీ ప్రధానిని డిమాండ్ చేశారు. దానికి సమాధానం లేదు. వీళ్లు(బీఆర్ఎస్) సమగ్ర కుటుంబ సర్వే చేసి, ఒకే ఒక కుటుంబం దానిని దాచి పెట్టుకుంది. ఈ డాక్యుమెంటును బయటి గ్రూపుల్లో సర్క్యులేట్ చేస్తున్నారు. మంత్రివర్గ సమావేశంలో పెట్టి ఎందుకు ఆమోదించలేదు? శాసనసభలో ఎందుకు ప్రవేశపెట్టలేదు? ఎందుకు బయట పెట్టలేదు?” అని సీఎం ప్రశ్నించారు.

మాది అధికారిక డాక్యుమెంట్..

2011 జనాభా లెక్కలు తప్పు.. ఎక్కడా అధికారిక లెక్కలు లేవని ముఖ్యమంత్రి తెలిపారు. 2024లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ సర్వే మాత్రమే అధికారిక డాక్యుమెంట్ అని, ఇంతకుమించి అధికారిక డాక్యుమెంట్ లేదని స్పష్టం చేశారు. “2011 జనాభా లెక్కల ప్రకారం.. రాష్ట్రంలో 3,50,03,674 మంది జనాభా ఉంది. ఈ రోజు 3.70 లక్షలకు పైగా జనాభా ఉంది. ఇంకా ఎక్కడా అధికారిక లెక్కలు లేవు. ఎవరైనా చెబితే అవి ఊహించినవే. సామాజిక న్యాయం చేయాలనే ఉక్కు సంకల్పంతో ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు సహకరించండి. అర్థం పర్థం లేని కాగితాలు తెచ్చి, సభను తప్పుదోవ పట్టించవద్దు. సర్వేలో పాల్గొననివారు ఈ సభలోనే ఉన్నారు. ఇప్పటికైనా వారు వివరాలు ఇవ్వాలని కోరుతున్నా” అని రేవంత్ అన్నారు. హిందువులు, ముస్లింలలో బలహీన వర్గాలవారు 50 శాతానికి పైగా ఉన్నారని మొదటి నుంచి చర్చించుకుంటున్నామని, కానీ.. దీనికి ఒక సహేతుకత, పారదర్శకమైన పాలసీ డాక్యుమెంట్ లేదని పేర్కొన్నారు. ఈ దేశాన్ని బ్రిటిషవాళ్లు పరిపాలించినప్పుడు 1931లో కుల గణనను చేపట్టారు తప్ప... జనాభా లెక్కల సందర్భాల్లో కుల గణన జరగలేదన్నారు. ఎస్సీ, ఎస్టీల వివరాలను మాత్రమే పొందుపర్చారు తప్ప... బలహీనవర్గాల వివరాలను పొందుపరచలేదని తెలిపారు. దీంతో బీసీల లెక్క లేకపోవడం వారికి ఒక బాధగా, హక్కులను కాలరాస్తున్నట్లుగా మిగిలిపోయిందన్నారు.

రాహుల్‌గాంధీ చెప్పారు..

ఎంత మంది ఉంటే అంతమేర హక్కులు ఇవ్వాలని, కులాల ప్రాతిపదికన జనాభా లెక్కలు తీయాలని తమ నాయకుడు రాహుల్‌గాంధీ చెప్పారని సీఎం రేవంత్ తెలిపారు. కానీ, ఇందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాలేదన్నారు. “రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే... బలహీనవ ర్గాల లెక్క తేల్చి వారికి రాజకీయ, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు కల్పిస్తామని తెలంగాణలో యాత్ర సందర్భంగా రాహుల్‌గాంధీ చెప్పారు. అందుకే మంత్రివర్గ సమావేశంలో సర్వేపై తీర్మానం చేశాం. కుల గణన జరగాలన్న లక్ష్యంతో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశాం. ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాం. 12 సార్లు సమీక్ష సమావేశాలు పెట్టి, పకడ్బందీగా సర్వే చేశాం. ఇది చారిత్రక నిర్ణయం. దీనికి మంత్రిమండలి సమావేశంలో ఆమోదం తెలిపి, సభలో ప్రవేశపెట్టాం. బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కల్పించాలంటే దీనికి చట్టబద్ధత కల్పించాలి. అందుకే ఈ రోజు 46.25 శాతం ఉన్న బీసీలు, బీసీల్లోని ‘ఇ’ గ్రూపులో ఉన్న 10.08 శాతం కలిపి మొత్తం 56.33 శాతం మంది బీసీలకు సముచిత స్థానం కల్పించాలన్న ఆలోచనతో ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుని, ముందుకు వచ్చింది. ఇందుకు అన్ని పార్టీలు ప్రభుత్వాన్ని అభినందించాలని కోరుతున్నా” అని ముఖ్యమంత్రి అన్నారు.

వ్యక్తిగత సమాచారం మినహా అంతా ఇస్తాం..

కులగణన పూర్తి నివేదికను సభలో ఎందుకు పెట్టలేదని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ ప్రశ్నించడంపై ముఖ్యమంత్రి స్పందిస్తూ, “మొత్తం నాలుగు వాల్యూమ్‌లలో వేలాది పేజీల్లో నివేదిక ఉంది. అయితే నాలుగో వాల్యూమ్‌లో ప్రజల వ్యక్తిగత సమాచారం అంతా ఉంది. వ్యక్తిగత సమాచార భద్రత చట్టం కింద ఆ సమాచారాన్ని బహిర్గతం చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తారు. అందుకే ఈరోజు సభలో పెట్టలేదు. వ్యక్తిగత సమాచారం లేని మిగతా మూడు వాల్యూమ్‌లు బహిర్గతం చేసేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. సర్వేకు సంబంధించి ఏ వివరాలైనా నాతో చర్చించవచ్చు. నేను అమావాస్యకో, పౌర్ణమికో వచ్చే ముఖ్యమంత్రిని కాను.. నిత్యం అందరికీ అందుబాటులో ఉండే ముఖ్యమంత్రిని.. గత 14 నెలలుగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా” అని రేవంత్ అన్నారు. గత ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వే ఓ ఫాల్తూ రిపోర్ట్ అని, అందులో ఎస్సీల్లో 82 ఉప కులాలు ఉన్నాయని చెప్పారు. గత ప్రభుత్వం చెప్పినట్టుగా ఎస్సీల్లో 82 ఉపకులాలుంటే సీఎం పదవికి ఇప్పుడే రాజీనామా చేసి వెళ్లిపోతానని సవాల్ చేశారు. సీఎం సమాధానం తర్వాత కూడా అక్బరుద్దీన్ మళ్లీ అదే అంశాన్ని గట్టిగా లేవనెత్తడంతో.. రేవంత్ మళ్లీ స్పందించారు. “మీరు ఇక్కడ సీనియర్ ఎమ్మెల్యే. మేము మధ్యలో బ్రేక్ ఇచ్చి వస్తుంటే.. మీరు మాత్రం 1999 నుంచి వరుసగా గెలిచి వస్తున్నారు. మీరు కులగణనపై ఇలా గట్టిగా మాట్లాడితే.. ప్రభుత్వానిదే తప్పని ప్రజలు భావించే ప్రమాదముంది” అని సీఎం నవ్వుతూ అన్నారు. అంతకుముందు కులగణనపై మంత్రివర్గ సమావేశంలో చర్చించారు. బీసీ కులాల శాతంపై వస్తున్న రకరకాల వాదనలపైనా క్యాబినెట్ చర్చించింది. సర్వే ఎలా చేశామన్న అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అభిప్రాయపడింది.

సర్వేలో పాల్గొననివారికి మైక్ ఇవ్వొద్దు

2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే నివేదికను పదేళ్లయినా అధికారికంగా ఎందుకు ప్రకటించలేదని సీఎం రేవంత్ ప్రశ్నించారు. అటెండర్లు, చప్రాసీలు, డ్రైవర్లతో ఆ సర్వే చేయించారని, వారి వివరాలు కూడా ఇంతవరకు తెలియదని అన్నారు. ప్రజల వ్యక్తిగత వివరాలన్నీ సేకరించి లాకర్లో పెట్టుకున్నారని, ఆ తర్వాత జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆ డేటాను వినియోగించుకున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం సేకరించిన అధికారిక సమాచారాన్ని మాత్రం ప్రతిపక్షాలు తప్పుపడుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వంపై నమ్మకం లేదంటున్నవారు, సర్వేలో పాల్గొనని వారు ఈ సభకు ఎందుకు వచ్చినట్లని ప్రశ్నించారు. సర్వేలో పాల్గొనని వారికి సభలో మాట్లాడే అర్హత లేదన్నారు. వారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వద్దని, వారికి మైక్ ఇవ్వద్దని స్పీకర్‌ను కోరారు. “గత ప్రభుత్వం కేవలం సెల్ఫీలు, సెల్ఫ్ డబ్బాల కోసమే తాపత్రయ పడింది. సీఎం జుట్టు నచ్చలేదు.. ముక్కు నచ్చలేదు అని సర్వేలో పాల్గొనకుంటే ఎలా.? సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ప్రజలకు చెప్పకుండా.. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ కోసం పంపారు. ఏం పొడిచారని రికార్డు కోసం దరఖాస్తు చేశారు?” అని సీఎం మండిపడ్డారు.

# ఎస్సీ వర్గీకరణకు సై

జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదికను తొలుత క్యాబినెట్‌లో, ఆ తర్వాత అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించింది. తద్వారా, సుప్రీం తీర్పు అనంతరం ఎస్సీలను వర్గీకరించి, రిజర్వేషన్లను ఖరారు చేయడంలో దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కమిషన్ సిఫారసు చేసినా.. వర్గీకరణలో క్రీమీలేయర్ విధానాన్ని అమలు చేయడం లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు గత ఏడాది ఆగస్టు ఒకటో తేదీన ఇచ్చిన తీర్పుపై స్పందించిన తెలంగాణ ప్రభుత్వం.. వర్గీకరణకు కట్టుబడి ఉన్నట్లు అదే రోజు ప్రకటించిన విషయం తెలిసిందే. ఎస్సీ వర్గీకరణ అమలుకు తొలుత గత ఏడాది సెప్టెంబరు 12న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు దామోదర్ రాజ నరసింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ మల్లు రవి సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. అనంతరం అక్టోబరు 11న రిటైర్డ్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ జీవో నంబర్ 8ని విడుదల చేసింది. వర్గీకరణపై సమగ్రంగా అధ్యయనం చేసిన కమిషన్.. 2011 జనాభా లెక్కల ప్రకారమే వర్గీకరణ ప్రక్రియను నిర్వహించింది. ఫిబ్రవరి మూడో తేదీన మంత్రివర్గ ఉప సంఘానికి తన నివేదికను అందించింది.

కమిషన్ చెప్పిందే చేద్దాం..

ఎస్సీ ఉప కులాల్లో ఎవరిని ఏ గ్రూపులో చేర్చాలన్న అంశంపై సొంత నిర్ణయం వద్దని, ఏకసభ్య కమిషన్ సిఫార్సు చేసిన దానికే కట్టుబడి ఉందామని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అసెంబ్లీ ప్రత్యేక సమావేశానికి ముందు మంగళవారం కమిటీ హాల్లో క్యాబినెట్ సమావేశమైంది. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికను అందులో ప్రవేశపెట్టారు. అనంతరం దానిపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. మొదటి గ్రూప్‌లో 15 కులాలను, రెండో గ్రూప్‌లో 18, మూడో గ్రూప్‌లో 26 కులాలను చేర్చాలని కమిషన్ సిఫార్సు చేసింది. వీటిలో ఏ కులాన్నైనా ఒక గ్రూపు నుంచి మరో గ్రూపునకు మార్చాలా? అన్న దానిపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. అయితే, ఈ అంశంలో వేలు పెట్టకూడదని, ఏకసభ్య కమిషన్ సిఫార్సుకే కట్టుబడి ఉండాలని చివరకు నిర్ణయించింది.

మూడు గ్రూపులు..

క్యాబినెట్ ఆమోదం తర్వాత జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికను మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించారు. నివేదికలోని సిఫారసుల ప్రకారం ఎస్సీలను మూడు గ్రూపులుగా వర్గీకరిస్తున్నట్లు అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించింది. ఆయా వర్గాలు, జనాభా, సామాజిక, ఆర్థిక, విద్య తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని మొత్తం 59 కులాలను వర్గీకరించినట్లు తెలిపింది. దాని ప్రకారం.. అత్యంత వెనకబడిన 15 కులాలను గ్రూప్-1గా పేర్కొంది. ఎస్సీల్లో వారి జనాభా 3.288 శాతం. వీరికి 1 శాతం రిజర్వేషన్ కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ఇక, మాదిగ, 18 ఉప కులాలను గ్రూప్-2గా పేర్కొంది. వాటి జనాభాను 62.748 శాతంగా పేర్కొంది. ఈ కులాల్లో ఒక్క మాదిగల జనాభా శాతమే 61.967 శాతం (32,33,642)గా పేర్కొంది. ఈ గ్రూపులోని మాదిగ, ఉప కులాలకు 9 శాతం రిజర్వేషన్‌ను ఖరారు చేసింది. ఇక, మాల, 26 ఉప కులాలను కలిపి గ్రూప్-3గా వర్గీకరించింది. ఎస్సీల్లో వారి జనాభాను 33.963 శాతంగా పేర్కొంది. వీరిలోనూ ఒక్క మాలల జనాభానే 29.265 శాతం (15,27,143)గా వివరించింది. మాల, ఇతర ఉప కులాలకు కలిపి 5 శాతం రిజర్వేషన్‌ను కేటాయించింది.

క్రీమీలేయర్‌కు నో

ఎస్సీ వర్గీకరణలో భాగంగా రిజర్వేషన్‌తోపాటు క్రీమీలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని ఏక సభ్య కమిషన్ సిఫారసు చేసింది. దీనితో కలిపి మొత్తం నాలుగు సిఫారసులు చేసింది. వీటిలో క్రీమీలేయర్ మినహా మిగిలిన మూడు సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. క్రీమీలేయర్ సిఫారసును ప్రభుత్వం తిరస్కరించింది. క్రీమీలేయర్ అంటే ఇప్పటికే వివిధ రంగాలు, వివిధ రూపాల్లో రిజర్వేషన్ల లబ్ధి పొందిన వారి రెండో తరానికి ఆ ప్రయోజనాన్ని మినహాయించడం. దీని ప్రకారం.. ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్పీ చైర్‌పర్సన్లు, మేయర్లు సహా ప్రజా ప్రతినిధులతోపాటు గ్రూప్-1 సర్వీసుల్లో ఉన్న వారిని క్రీమీలేయర్‌గా పరిగణించాలని సూచించింది. ఈ వ్యక్తుల రెండో తరం రిజర్వేషన్ల ప్రయోజనం పొందకుండా మినహాయించాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. దీనిని ప్రభుత్వం తిరస్కరించింది. ఇక, నివేదికలోని రెండో సిఫారసు.. ఉద్యోగ ఖాళీల భర్తీల్లో ప్రాధాన్య క్రమాన్ని పాటించడం. దీని ప్రకారం.. ఉద్యోగ ఖాళీల భర్తీ క్రమంలో గ్రూప్-ఐలో గుర్తించిన కులాలతో ఆ ఖాళీలు భర్తీకాకపోతే.. వాటిని తదుపరి ప్రాధాన్య గ్రూప్ అయిన రెండో గ్రూప్‌లోని కులాల ద్వారా భర్తీ చేయాలి. అప్పటికీ ఆ పోస్టులు భర్తీ కాకపోతే.. ఆ తర్వాత ఉన్న గ్రూప్-3లోని కులాల ద్వారా భర్తీ చేయాలని సిఫారసు చేసింది. ఒకవేళ, మూడు గ్రూపుల్లో తగిన అభ్యర్థులు లేకపోతే వాటిని క్యారీ ఫార్వర్డ్ చేయాలని పేర్కొంది. మూడో సిఫారసు కింద.. ఈ మూడు గ్రూపుల వారికీ రోస్టర్‌లను సూచించింది. దాని ప్రకారం గ్రూప్-1కు 7 రోస్టర్ పాయింట్లు, గ్రూప్-2లో ఉన్నవారికి 2, 16, 27, 47, 52, 66, 72, 87, 97 పాయింట్లను, గ్రూప్-3లో ఉన్న వారికి 22, 41, 62, 77, 91 చొప్పున రోస్టర్ పాయింట్లను ప్రతిపాదించింది.

నో కామెంట్ నివేదికపై ఇప్పుడేమీ మాట్లాడను

‘ఆంధ్రజ్యోతి’తో మంద కృష్ణ మాదిగ“రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై ఇప్పుడేమీ మాట్లాడను” అని ఎమ్మార్పీయస్ అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ నివేదిక, కులాల వారీ రిజర్వేషన్లపై కృష్ణ మాదిగ అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు ‘ఆంధ్రజ్యోతి’ సంప్రదించగా.. ఈ విషయమై ఇప్పుడేమీ మాట్లాడనంటూ.. ‘నో కామెంట్’ అన్నారు. సమగ్ర సమాచారంతో అన్ని వివరాలను బుధవారం వెల్లడిస్తానని చెప్పారు. ఆయన బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించనున్నారు.

వారం, పది రోజుల్లో గెజిట్ నోటిఫికేషన్

రిజర్వేషన్లలో ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రభుత్వం త్వరలోనే గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. ఎస్సీ ఉప కులాలను మూడు భాగాలుగా వర్గీకరిస్తూ రాష్ట్ర శాసనసభ, మండలి మంగళవారం ఆమోదించిన తీర్మానం ఆధారంగా దీనిని విడుదల చేయనుంది. వర్గీకరణ అమలుకు మార్గదర్శకాల రూపకల్పనపై కసరత్తు చేస్తున్న ప్రభుత్వం.. అది పూర్తయిన వెంటనే గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. ఈ ప్రక్రియకు వారం, పది రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఆ తర్వాత.. ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదలకూ కసరత్తు జరుగుతోంది. ఈ కసరత్తు పూర్తై నోటిఫికేషన్లు విడుదలైతే.. పాతికేళ్ల తర్వాత రిజర్వేషన్లలో ఎస్సీ వర్గీకరణ అమలవుతున్న ఉద్యోగాలు ఇవే కానున్నాయి.

# రాహుల్ అర్బన్ నక్సల్!

రాహుల్, కేజ్రీవాల్‌పై వారి పేర్లను వినియోగించకుండా.. పరోక్షంగా మండిపడ్డారు. ఢిల్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా తాము బీజేపీ, ఆరెస్సెసతోపాటు.. భారత రాజ్యంపై యుద్ధం చేస్తున్నామని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే..! దీన్ని మోదీ పరోక్షంగా ప్రస్తావించారు. “కొందరు వ్యక్తులు యుద్ధాన్ని ప్రకటిస్తున్నామని బహిరంగంగా చెబుతున్నారు. అర్బన్ నక్సలైట్లలా మాట్లాడుతున్నారు. చేతిలో రాజ్యాంగాన్ని పెట్టుకుని తిరుగుతారు. అయితే.. వారికి రాజ్యాంగం అర్థంకాదు. దేశ సమైక్యత గురించి తెలియదు” అంటూ దుయ్యబట్టారు. రాష్ట్రపతి ప్రసంగాన్ని ‘బోర్’ అని రాహుల్ అనడంపైనా ప్రధాని స్పందించారు. గుడిసెల్లో ఫొటో సెషన్లకు ఫోజులిచ్చేవారికి పేదల బాధలు అర్థంకావన్నారు.

అందుకే పార్లమెంట్‌లో పేదల గురించి మాట్లాడితే.. సోనియా, రాహుల్‌కు ‘బోర్’కొడుతుందని ఎద్దేవా చేశారు. అటు ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌ను కూడా మోదీ మాటలతో దునుమాడారు. “ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించే కొన్ని పార్టీలతో యువతకు ‘ఆప్’ద పొంచి ఉంది. వారు అద్దాల మేడ నిర్మాణానికి అవినీతికి పాల్పడతారు” అంటూ ధ్వజమెత్తారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ పాలనపైనా దుమ్మెత్తిపోశారు. ‘గరీబీ హఠావో’ అనే నినాదాన్ని 50 ఏళ్లు కొనసాగించినా సాధించలేనిది తమ ప్రభుత్వం చేసి, చూపించిందని.. గడిచిన పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చామని వివరించారు. 4 కోట్ల మంది పేదలకు సొంత ఇళ్లను ఇచ్చామని, 12 కోట్ల మంది పేదలకు మరుగుదొడ్లను కట్టించామని, వారి బాధలను అర్థం చేసుకున్నాం కాబట్టే ఇదంతా చేశామని వ్యాఖ్యానించారు. రాజీవ్‌గాంధీ 21వ శతాబ్ది పేరుతో గాలిమేడలు(హవాహవాయీ) నిర్మించారే తప్ప.. పరిస్థితులు మాత్రం 20వ శతాబ్దంలోనే ఉండేవన్నారు. పేదల అభ్యున్నతిపైనా దృష్టి సారించలేదన్నారు. “అప్పట్లో కేంద్రం నుంచి గ్రామ సచివాలయం వరకు ఒకే పార్టీ పాలన ఉండేది. అయినా.. కేంద్రం ఇచ్చే రూ.1 పేదలకు అందేసరికి 15 పైసలుగా మారేది. మేం నగదు బదిలీని తీసుకొచ్చాం. కేంద్రం ఇచ్చే ప్రతి రూపాయిని లబ్ధిదారులకు చేరేలా చేశాం” అని పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్‌తో పేదలందరికీ ఆరోగ్యభాగ్యాన్ని కలిగించామని, కొన్ని రాష్ట్రాలు మాత్రం ఈ పథకాన్ని వినియోగించుకోవడంలేదని విమర్శించారు. పదికోట్ల నకిలీ ఖాతాలను స్తంభింపజేశామని, ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదాచేశామన్నారు.

## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు

పిటిషన్ వేసింది. మొదట తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పిటిషన్ వేసింది.
ఆ తరువాత మరొక ఏడుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్. అయితే వీటన్నింటినీ కలిపి ఒకేసారి విచారణ చేస్తామంటూ.. ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు ఈనెల 10కి వాయిదా వేసింది. ఓ వైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కూడా కోరింది బీఆర్ఎస్. దీనిపై స్పందించిన స్పీకర్.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. లిఖితపూర్వకంగా సమాధానాలు చెప్పాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు.

## నేడే ఢిల్లీ అసెంబ్లీఎన్నికలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 (అక్షరం న్యూస్)**

: దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధమయింది. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అధికార ఆమ్ ఆద్మీని ఇంటికి పంపించేందుకు బీజేపీ అన్ని అస్త్రాలను సంధించింది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా మొదలు కొని ఏపీ సీఎం చంద్రబాబు వరకు అందరినీ రంగంలోకి దించింది. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన వరాలు ఆ పార్టీ అవకాశాలను మెరుగు పరిచిందన్న అభిప్రాయాలు వస్తున్నాయి. ప్రధానంగా ఆదాయ పన్ను మినహాయింపును రూ.12 లక్షలకు పెంచడంతో మధ్య తరగతి ప్రజలు తమకు అనుకూలంగా ఓటేసే అవకాశం ఉందని బీజేపీ భావిస్తోంది. ఆమ్ ఆద్మీ మాత్రం బడుగు, బలహీన వర్గాలపైనే ఆశలు పెట్టుకుంది.గత పదేళ్లలో ఆ వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, మరోసారి తమకే అధికారం అప్పగిస్తారని కేజ్రీవాల్ బలంగా విశ్వసిస్తున్నారు. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటును కూడా దక్కించుకోని కాంగ్రెస్ ఈసారి ఒకటి లేదా రెండు సీట్లను గెలిచే అవకాశం ఉందని అంచనా. అయితే, ఈ పార్టీకి ఓటు శాతం పెరిగే అవకాశం ఉంది. ఒకవేళ కాంగ్రెస్ ఓటు శాతం పెరిగితే అది ఆమ్ ఆద్మీకి తీరని నష్టం చేసి, బీజేపీకి లాభం చేకూర్చే అవకాశం ఉంది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 699 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 13,033పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. హోమ్ ఓటింగ్ సౌకర్యంతో 7,553 మంది తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఈ నెల 8న ఫలితాలు రానున్నాయి.

## తెలంగాణ సచివాలయానికి బాంబు బెదిరింపు..

హైదరాబాద్ : తెలంగాణ సచివాలయానికి బాంబు పెట్టి పేల్చి వేస్తామంటూ బెదిరింపు ఫేక్ కాల్ వచ్చింది. గుర్తు తెలియని వ్యక్తులు సీఎం పీఆర్వోపీకి ఫోన్ చేసి బాంబు పెట్టి పేల్చి వేస్తామంటూ గత మూడు రోజుల నుంచి ఫోన్ చేస్తున్న ఆగంతకుడు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో అలర్ట్ అయిన పోలీసులు సచివాలయంలో బాంబులు లేవని తేల్చారు.

ఎందుకు ఫోన్ చేశాడనే కోణంలో పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.ఫోన్ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు. సచివాలయంలో ఎలాంటి బాంబు లేదని పోలీసులు తేల్చిరు. ఫోన్ ఎందుకు చేశాడన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పేదల ఇండ్లను కూలుస్తాం అంటే ఊరుకోను.

చెప్పిన. పేదల ఇండ్లను కూలుస్తాం అంటే ఊరుకోను. అవసరమైతే జైలుకు పోతా కానీ కాంప్రమైజ్ కాను. నా ఇంట్లో వైఎస్, కేసీఆర్ ఫోటోలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి ఫోటో ఇంకా రాలేదు” అంటూ దానం నాగేందర్ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ వ్యాఖ్యలు సొంత పార్టీలో పెను సంచలనంగా మారాయి. అధికార పార్టీలో ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దానం వ్యవహరిస్తున్న తీరుపై పార్టీ నేతలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే చింతల్ బస్తీ కూల్చివేతలకు సంబంధించి దానం వ్యవహారతీరును పరిశీలిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ తెలిపారు. తాజాగా మరోసారి అధికారులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో పాటు రేవంత్ రెడ్డి ఫోటో విషయంలో ఆయన తీరుపై కాంగ్రెస్ పెద్దల నుంచి రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి.
కాగా.. ఆపరేషన్ రోప్‌లో భాగంగా ఇటీవలకాలంలో చింతల్‌బస్తీలో అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు గుర్తించి కూల్చివేతలు చేపట్టారు. స్థానికుల సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే.. అధికారులపై విరుచుకుపడ్డారు. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడి నుంచి ఇక్కడికి బతకాడానికి వచ్చి.. ఇక్కడే ఉన్న మమ్మల్ని బతకనివ్వరా అంటూ ప్రశ్నించారు. వెంటనే కూల్చివేతలను నిలిపివేయాలంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ హెచ్చరించడంతో అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు. కానీ దానం చేసిన మాస్ వార్నింగ్ సంచలనం రేపింది.

## తీన్మార్ మల్లన్నకు షాక్..

డిమాండ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 28న వరంగల్ వేదికగా బీసీ సభను తీన్మార్ మల్లన్న నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన రెడ్డి కులంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారని, కుక్కలతో పోలుస్తూ దూషించారని ఆరోపణలు వస్తున్నాయి. మల్లన్న వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెడ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెడ్డి కులాన్ని కించపరిచేలా దూషించారని, అతనిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్నారు.
ఈ మేరకు ఇప్పటికే హైదరాబాద్ ఉప్పల్ పోలీసులకు రెడ్డి మహిళా సంఘం నేతలు ఫిర్యాదు చేయగా.. నేడు(మంగళవారం) డీజీపీ జితేందర్ రెడ్డిని కలిసిన రెడ్డి సంఘం నేతలు మల్లన్నపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం దీనిపై వెంటనే స్పందించాలని కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆ సంఘం నేతలు డిమాండ్ చేశారు. తెలంగాణ రెడ్డి కులానికి మల్లన్న క్షమాపణలు చెప్పాలని, చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని రెడ్డి సంఘాల నేతలు తీన్మార్ మల్లన్నపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ కేబినెట్ సమావేశం..

హైదరాబాద్: కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై తెలంగాణ అసెంబ్లీలో కీలక చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కేబినెట్ సమావేశం అనంతరం అసెంబ్లీ, మండలి ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. గ్రూప్ 1 - ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన కులాలు సంచార కులాలు- 1శాతం, గ్రూప్ 2 - మాదిగ, మాదిగ ఉప కులాలు - 9శాతం, గ్రూప్ 3 ఎమాల మాల ఉపకులాలు -5శాతం ఉన్నాయి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే వాయిదా పడ్డాయి.మధ్యాహ్నం రెండు గంటల వరకు అసెంబ్లీ వాయిదా పడింది. కేబినెట్ సమావేశం నడుస్తున్నందున కాసేపు సభను వాయిదా వేయాలని అసెంబ్లీ వ్యవహారాల మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కోరారు. మధ్యాహ్నం 2 గంటలకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ వాయిదా వేశారు. కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ సమావేశంలో లఘుచర్చ జరిగింది. అయితే మధ్యాహ్నం అసెంబ్లీ ప్రారంభమైన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేయనున్నారు. శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ప్రకటన చేస్తారు. కుల గణన, బీసీ రిజర్వేషన్ల పెంపుపై తీర్మానం చేసి.. కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం పంపనుంది.కాగా, ఆగస్టు1, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీంతో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని నియమించింది. సబ్ కమిటీ సూచనతో రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి షమీం అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ నియమించింది. దీంతో జస్టిస్ షమీం అక్తర్ కమిషన్ తెలంగాణ వ్యాప్తంగా పర్యటించి ఎస్సీ వర్గీకరణపై నివేదికను సిద్ధం చేసింది. ఫైనల్ రిపోర్టును కమిషన్ సోమవారం సబ్ కమిటీకి అందజేసిన విషయం తెలిసిందే.

# విద్యార్థులు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభను చాటాలి..

**విద్యార్థులు పరీక్షల ద్వారా మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలి..**
**ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్ రాజేశ్వరరావు..**
**ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు భాగం హేమంతరావు..**






ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)

విద్యార్థులు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభని చాటాలని వారిలో ఉన్న సృజనాత్మకత ను వెలికితీసేందుకు, ప్రతిభా పరీక్షలు ఉపయోగపడతాయని, విద్యార్థులు ప్రతిభా పరీక్షలు ద్వారా మానసిక ధైర్యాన్ని పెంచుకుని ఒత్తిడిని తగ్గించుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రాజేశ్వరరావు ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు భాగం హేమంత్ రావు పిలుపునిచ్చారు.
స్థానిక నగరం లోని ఎన్ఎస్పి క్యాంపు లో గల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి టాలెంట్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ తోపాటు ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు భాగం హేమంతరావు, లతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలోప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రాజేశ్వరరావు మాట్లాడుతూ దేశం లోమొట్ట మొదటి విద్యార్థి సంఘం, స్వాతంత్ర సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించి, ఎందరినో అత్యున్నత మేధావులుగా తీర్చిదిద్దిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారమైద్వేయంగా ఏఐఎస్ఎఫ్ పనిచేస్తుందని అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏఐఎస్ఎఫ్ చేస్తున్న కృషిని అందరు అభినందించాలని,జిల్లా వ్యాప్తంగా ఉన్న పదవ తరగతి విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ టేలెంట్ టెస్టులో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు భాగం హేమంతరావు మాట్లాడుతూఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనియమన్నారు.
ఉద్యమాలతో పాటు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు పెట్టడంతో వారిలో ఉన్న సృజనాత్మకతను పరీక్షల పైన వారికున్న భయాన్ని పోగొట్టేందుకే జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు.
ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు శివరామకృష్ణ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా స్థాయి టెస్ట్ ను విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పేపర్ను రూపొందించామని ఆయన తెలిపారు. వారి సిలబస్ నుండే 100 మార్కులకు ఆల్ఫాబెట్ రూపంలో అన్ని సబ్జెక్టులు ఈ ప్రశ్న పత్రంలో ఉంటాయని విద్యార్థులకు చాలా ముఖ్యమైనటువంటి ప్రశ్నలను మాత్రమే ఈ పరీక్ష పత్రాల్లో ఇస్తామని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అయన కోరారు..ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం రాజేంద్రప్రసాద్ ,వైవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ. జిల్లా సహాయ కార్యదర్శులు నాగుల మేర, శివ నాయక్, వంశి హరికృష్ణ మనోజ్ గోపి రోహిత్. ఉస్మాన్ పాషా. హరీష్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు...

# దేశంలో సమగ్ర ఇ- కామర్స్ విధానం రూపొందించరా..?

**లక్షలాది చిరు వ్యాపారుల జీవనోపాధిపై ఎలాంటి ప్రభావం పడుతోంది..?**
**పూర్తి పర్యవేక్షణకు ప్రత్యేక చట్టం తెస్తారా..?**
**లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)
ఖమ్మం: దేశంలో ఇప్పటివరకు సమగ్ర ఇ – కామర్స్ (ఆన్ లైన్ లో వస్తువులు, సేవల వ్యాపారం) విధానం లేదని, పూర్తి పర్యవేక్షణ లేక లక్షలాదిమంది చిరు వ్యాపారుల జీవనోపాధి పై ప్రభావం పడుతోందని, ఇ – కామర్స్ పూర్తి పర్యవేక్షణకు ప్రత్యేక చట్టం రూపొందిస్తారా..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఏదైనా ఏకరూప విధానం ఉందా అని ప్రశ్న సంధించగా.. కేంద్ర వాణిజ్య, పరిశ్రమలు, ఐటీ శాఖల సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ఇ – కామర్స్ రంగం సమగ్ర చట్టపరమైన విధానాలతో నిర్వహించబడుతుందని అన్నారు. వినియోగదారుల రక్షణ నియమాలు పాటిస్తామని, జీఎస్టీ చట్టం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, ఎఫ్ డీఐ నిబంధనల కు అనుగుణంగా కొనసాగుతుందని తెలిపారు. దేశంలోని చిరు వ్యాపారుల ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుందని తెలిపారు.
డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డీపీఐఐటీ), ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్డీసీ) ల ద్వారా పర్యవేక్షణ ఉంటుందని అన్నారు.
ఇంకా.. డిజిటల్, ఎలక్ట్రానిక్ నెట్వర్క్ ల ద్వారా వస్తువులు, సేవల మార్పిడికి సంబంధించిన అన్ని అంశాల నిర్వహణ పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. చిన్న, మధ్యతరహా వ్యాపారులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు.
ఈ– కామర్స్ లో అన్యాయమైన వాణిజ్య పద్ధతుల నుంచి వినియోగదారుల కోసం రక్షణ చట్టం పటిష్టంగా అమలవుతోందని, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి నిరంతర ప్రక్రియ నడుస్తోందని.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

## గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో రెండు పుస్తకాల ఆవిష్కరణ సభ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో బి.వి.వి మరియు అరసం సంయుక్త ఆధ్వర్యంలో బుద్ధుడి నుండి గద్దర్ వరకు మరియు అస్పృశ్య యోధుడు అనే పుస్తకాలను కనీస వేతన కమిటి సభ్యులు, ఐఎన్టీయుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ మరియు మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం పాల్గొన్న వక్తలు ఈ పుస్తకాల యొక్క అంశాల మీద ప్రసంగించారు. బుద్ధుడు నుండి గద్దర్ వరకు ఉన్న పుస్తకాన్ని రచయిత మరియు సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకులు బొజ్జ బిక్షమయ్య, అస్పృశ్య యోధుడు అనే పుస్తకాన్ని ప్రముఖ రచయిత డాక్టర్ కాలువ మల్లయ్య లు వ్రాయడం జరిగిందని సభలో మాట్లాడిన వక్తలు పేర్కొన్నారు. అరసం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో బుద్ధుడి నుండి గద్దర్ వరకు అనే పుస్తకం పై సమీక్ష ప్రసంగాన్ని అరసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పల్లెరు వీరాస్వామి చేయగా, అదేవిధంగా అస్పృశ్య యోధుడు అనే పుస్తకాన్ని ప్రముఖ జర్నలిస్టు మాదాసు రాంమూర్తి పుస్తకం పై సమీక్ష ప్రసంగాన్ని చేశారు. ఈ సభలో వివిధ రాజకీయ, ట్రేడ్ యూనియన్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి కే. స్వామి, టి.రాజరెడ్డి, మాదాసు రాంమూర్తి, వై.యాకయ్య, ఏలేశ్వరం వెంకటేష్, మాదన కుమార స్వామి, నరసింహా రెడ్డి, ధర్మపురి, , కన్నం లక్ష్మి నారాయణ తో పాటు నాయకులు, పాల్గొన్నారు.

### బివికె ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఏర్పాటు....

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)**
మాజీ ఎమ్మెల్యే బోడిపూడి వెంకటేశ్వరరావు పేరుతో ఖమ్మం సుందరయ్య భవన్ లో నడుస్తున్న బోడిపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మరో ఉచిత కార్యక్రమం ప్రారంభం అయింది. దాతలు సహకారంతో ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమాన్ని బివికె ట్రస్ట్ మేనేజర్ వై శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు యర్రా శ్రీకాంత్, వై విక్రమ్ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బివికె ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా పేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, పేద ప్రజల కోసం ప్రతి నెలా మెడికల్ క్యాంపు నిర్వహణ చేస్తున్నాము అని తెలిపారు. ప్రధానంగా కరోనా సమయంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. ఈమధ్య వచ్చిన వరదలు సమయంలో కూడా ఉచితంగా సరుకులు పంపిణీ చేశామని తెలిపారు. దాతలు సహకారంతో సేవా కార్యక్రమాలు పెంచుతాం అని తెలిపారు. మూడు నెలల పాటు మహిళలు కుట్టు మిషన్ ద్వారా శిక్షణ పొందిన వారికి ఉచితంగా కుట్టు మిషన్ ఇస్తున్నట్లు చెప్పారు. ఖమ్మం జిల్లాలో ఎవరైనాఈ సహకారం పొంద వచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం ఏ. జబ్బర్, ఎస్.నవీన్ రెడ్డి, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, బి సుదర్శన్, గోవిందరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## అక్షరాల తోవ 7వ వార్షికోత్సవం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**9న జెడ్పీ మీటింగ్ హాల్‌లో నిర్వహణ...**
**అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన కథల, కవితల పుస్తకంఅవిష్కరణ...**
**ముగ్గురు కథా రచయితలకు అక్షరాల తోవ పురస్కారం..**




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)**
ఈ నెల 9న ఖమ్మం లోని జెడ్పీ మీటింగ్ హాల్ లో ఉదయం 10 గంటలకు జరుగనున్న సుప్రసిద్ధ సాహితీ సంస్థ అక్షరాల తోవ ఏడో వార్షికోత్సవం వాల్‌పోస్టర్‌ను ఖమ్మంలోని న్యూఇరా స్కూల్ ప్రాంగణంలో ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, విద్యావేత్త, సామాజిక విశ్లేషకులు ఐ.వి రమణారావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో అక్షరాల తోవ సాహిత్య సంస్థ చేస్తున్న సేవ ఎనలేనిదన్నారు. వర్ధమాన, ఔత్సాహిక కవులను ప్రోత్సహించడం, బాలసాహిత్యాన్ని ప్రోత్సహించేలా పాఠశాలల్లో సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. 7వ వార్షికోత్సవం సభ విజయవంతం కావాలని అభిలాషించారు. అనంతరం అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ మాట్లాడుతూ 9న జరిగే వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల, కవితల పోటీల్లో గెలుపొందిన వారి కథలు, కవితలతో రూపొందించిన పుస్తకాన్ని అవిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా అందజేసే అక్షరాల తోవ పురస్కారాన్ని కథల పోటీల్లో విజేతలుగా నిలిచిన ముగ్గురికి అందజేయనున్నట్లు తెలిపారు. సాహితీ ప్రియులు, పోషకులు, కవులు, రచయితలు, కళాకారులు పాల్గొని వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## తండ్రికి తగ్గ తనయుడు తుమ్మల యుగంధర్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి ప్రదాత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ పుట్టినరోజు వేడుకలను ఖమ్మంనగర బీసీ సెల్ చైర్మన్ బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో 3 టౌన్ ప్రాంతంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
మాట ఇస్తే తప్పని తత్వం ఉన్న మహా నాయకునీ కుమారుడు తుమ్మల యుగంధర్ తండ్రి మార్గంలోనే పయనిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా కీర్తింపబడుతున్నాడు. ఈరోజు అతని పుట్టినరోజు వేడుకలు జిల్లా వ్యాప్తంగా ప్రతిపల్లె ప్రతి పట్టణం ఎల్లలు లేని సంతోషంతో ప్రజలు జరుపుకుంటున్నారు. దీనికి కారణం ఆ కుటుంబం ఈ జిల్లాకు చేసిన అభివృద్ధి సంక్షేమం .40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని మహానాయకుడుగా కొనసాగుతున్న తుమ్మల వారి తనయుడిని కూడా అదే బాటలో పయనించి చేస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు. .వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని కోరారు.



## విద్యాపరంగా వెనుకబడిన జిల్లాల్లో ఫలితాల మెరుగుకు కేంద్రం ఏం చర్యలు తీసుకుంటోంది..?

**గత ఐదేళ్లుగా ఎన్ని జిల్లాలు గుర్తించారు..?,**
**చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలేంటి..?**
**లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)**
ఖమ్మం: దేశంలో విద్యాపరంగా వెనుకబడిన జిల్లాల్లో.. మెరుగైన ఫలితాలు సాధించేందుకు, అక్కడ విద్యాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎలాంటి చర్యలు చేపడుతోందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మంగళవారం లోక్ సభలో ప్రశ్నించారు. ఇంకా.. గత ఐదేళ్ల కాలంలో విద్యాపరంగా వెనుకబడిన ఎన్ని జిల్లాలను గుర్తించారని, తాజా జనాభా లెక్కల ప్రకారం ఆయా జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ నిష్పత్తి ఏ విధంగా ఉందని ఎంపీ ప్రశ్నలు సంధించారు. దీనికి కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖల సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు.
విద్యాపరంగా వెనుకబడిన జిల్లాలు దేశవ్యాప్తంగా 112 ఉన్నాయని.. అందులో తెలంగాణ నుంచి మూడు జిల్లాలు ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం కలవని తెలిపారు.
విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందేలా, విభిన్న విద్యాసామర్థ్యాలు పెంపొందించేలా 2018లో నీతి ఆయోగ్ ద్వారా.. కార్యక్రమాలు చేపట్టామని, 2020 నుంచి సమగ్ర శిక్షా పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా 1,182 రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. వీటిల్లో నాణ్యతను పెంపొందించేందుకు 194 హాస్టళ్లకు రూ. 476.16 కోట్లు ఆమోదించినట్లు తెలిపారు.
ఎస్సీ, ఎస్టి, ఓబీసీ, మైనారిటీ, వెనుకబడిన వర్గాల బాలికల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలైన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయా(కేజీబీవీ)లు ప్రవేశపెట్టినట్లు వివరించారు.
లి దేశవ్యాప్తంగా 5,133 కేజీబీవీ పాఠశాలల్లో ప్రస్తుతం 1.93 లక్షల మంది ఎస్సీ విద్యార్థులు, 1.83 లక్షల ఎస్టి, 46,858 మంది పేద పిల్లలు, 2.59 లక్షల ఓబీసీ, 28,761 మంది ముస్లిం విద్యార్థులు చదువుతున్నట్లు తెలిపారు.
ఇంకా.. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం నేషనల్ మీన్స్, కం మెరిట్ స్కాలర్షిప్ పథకం అమలు చేస్తున్నామని.. ఎంపికైన వారికి ఏడాదికి రూ. 12,000 మంజూరు చేసి విద్యాభివృద్ధికి ప్రోత్సహిస్తున్నామని.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కి కేంద్రమంత్రి వివరించారు.

## కామారెడ్డి జిల్లారక్తదాతల సమూహం అధ్యక్షుడిగా: మొహమ్మద్ జమీల్ అహ్మద్

**ప్రధాన కార్యదర్శిగా: డాక్టర్ పుట్ల అనిల్ కుమార్**



**కామారెడ్డి జిల్లా/కామారెడ్డిఎల్లారెడ్డి/ఫిబ్రవరి 4/అక్షరం న్యూస్**
కామారెడ్డి జిల్లా రక్తదాతలసమూహం 2025 సంవత్సరాని కి గాను జరిగిన ఎన్నికల్లో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన మొహమ్మద్ జమీల్ అ హ్మద్ అధ్యక్షుడిగా డాక్టర్ పుట్ల అనిల్ కు మార్ ప్రధాన కార్యదర్శిగాఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ దేశంలోనే అత్యధిక యూనిట్ల రక్తాన్ని అందజేసినసంస్థకుపనిచేసేఅవకాశంలభిం చడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు భవిష్యత్తులో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి తలసేమియా చిన్నారులకోసం అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటున్న వారి ప్రాణాలనుకాపాడడం కోసం తీవ్రంగా కృషిచేస్తామని అన్నారు కామారెడ్డి జిల్లా ర క్తదాతల సమూహానికి 2025సంవత్సరాని కి గాను అధ్యక్షుడిగా మొహమ్మద్ జమీల్ అహ్మద్ ప్రధాన కార్యదర్శిగాడాక్టర్ పుట్ల అ నిల్ కుమార్ తో పాటునిర్వాహకులుగా డా క్టర్ బాలుగౌరవఅధ్యక్షుడిగా డాక్టర్ వేద ప్ర కాష్ ఉపాధ్యక్షులుగా గంపప్రసాద్ పర్సవెం కటరమణ సలహాదారులుగా ఎర్రంచంద్రశే ఖర్ కొనసాగుతారని తెలిపారు

## గన్నవరం గ్రామంలోఆయిల్ పామ్ తోటలను సందర్శించిన శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులు..

**పామాయిల్ తోటలపై రైతులకు అవగాహన...**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి వైరా/4 (అక్షరంన్యూస్)**

వైరా మండల పరిధిలోని గన్నవరంగ్రామం నందు గల ఆయిల్ పామ్ పంటను శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సందర్శించారు. కృషి విజ్ఞాన కేంద్రం, వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కె. రవికుమార్, ఉద్యాన శాస్త్రవేత్త డా. వి. చైతన్య, మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్ వ్యవసాయ విస్తరణ అధికారి సైదులు , వైరా మండలంలోని గన్నవరం గ్రామం నందు గల ఆయిల్ పామ్ తోటలను సందర్శించి పంటను ఆశించిన చీడపీడల నివారణకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు.
ఆయిల్ పామ్..
ప్రస్తుతం ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయసు గల ఆయిల్ పామ్ చెట్లను మొవ్వ కుళ్ళు తెగులు ఆశించినట్లుగా గమనించడం జరిగిందన్నారు.తెగులు యొక్క లక్షణాలు: మొవ్వ ఆకు మొదట పసుపుపచ్చగా మారి క్రమేణా గోధుమ రంగులోకి మారుతుంది. తెగులు సోకిన మొవ్వ ఆకులు కుళ్లిపోయి క్రమేనా మొదలు నుండి వేలాడుతాయి. మొవ్వ ఆకు మొదలు లోని కణజాలం పూర్తిగా కుళ్ళడం వలన మొవ్వ ఆకును లాగినప్పుడు సులభంగా ఊడి వస్తుంది. కుళ్ళిన మొవ్వ నుండి దుర్వాసన వస్తుంది.

యాజమాన్యం..
తెగులు సోకిన మొవ్వ భాగాన్ని లాగి కుళ్ళిన భాగాన్ని తీసివేయాలి. దానిమీద కార్బెండిజమ్ 20 గ్రా. 100 మి. లీ. నీటికి కలిపి పలుచటి ముద్ద లాగా చేసి పూయాలి. దీనితోపాటు దీనితో పాటు మోనోక్రోటోఫాస్ 1 మి లీ లీటర్ నీటికి కలిపిన ద్రావణాన్ని తెగులు సోకి శుభ్రపరచిన మొవ్వ భాగంలో పూయడం వలన పురుగులు ఆశించ కుండా అరికడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళ ప్రాంగణం విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు.

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు**
**విద్యార్థినులు కృషి చేయాలి...**
**జిల్లా కలెక్టర్ ను కలిసిన మహిళా ప్రాంగణం విద్యార్థినులు..**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)**

ఎం.పి.హెచ్.డబ్ల్యూ. ఫలితాలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన మహిళా ప్రాంగణ విద్యార్థినులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షా ఫలితాల విడుదల నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులను సాధించిన ఖమ్మం మహిళా ప్రాంగణ విద్యార్థినులు మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసారు.రాష్ట్ర స్థాయిలో జరిగిన ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో ఫస్ట్ ఇయర్ మొదటి పది ర్యాంకులలో 1,6,8,10 స్టేట్ ర్యాంకులు, రెండవ సంవత్సరం సంబంధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ 2 నుంచి 12 ర్యాంకులను, అలాగే జిల్లా స్థాయిలో మొదటి పది ర్యాంకులను మొదటి, రెండవ సంవత్సరం ఖమ్మం మహిళా ప్రాంగణం విద్యార్థినులకు వచ్చాయని మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థినులు జీవితంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగడం లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. మనం చదివిన కోర్సుల ద్వారా ఏ పోటీ పరీక్షలకు హాజరు కావచ్చు, ఏ రంగాలలో ఎదగవచ్చు విద్యార్థినులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు ఇతర ఉద్యోగ అవకాశాలను సైతం విద్యార్థినులు పరిశీలించి వాటిని చేపట్టేందుకు ముందుకు రావాలని అన్నారు. మన చదువుకు ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి తెలుసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. లభించిన ఉద్యోగాన్ని చేస్తూనే సాయంత్రం కొంత సమయం అదనపు కోర్సులు చదివి జీవితంలో మరింత ఎదిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు సాయంత్రం కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, ఆ దిశగా విద్యార్థినులకు అవసరమైన సదుపాయాలను సిబ్బంది కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో మొదటి, 6వ, 8వ, 10వ ర్యాంకు విద్యార్థినిలు జె.పావని, ఎం.శ్రావణి, డి.సంధ్యావిక, బి.కల్పన లను, అలాగే రెండవ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు నుండి 10వ ర్యాంకు పొందిన విద్యార్థినులు





మనీలా, ప్రమీల రాణి, బి.రచన, పి.శాంతి ప్రియ, బి.శిరీష, బి.ఇందు, జె. ఎస్తేరు, డి.సాయి కుమారి, ఆర్. శైలజ లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, నాగసరస్వతి, స్పందన, హిమబిందు, మల్లిక, విజయ్ కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, దుర్గా రావు, విద్యార్థినులు, తదితరులు ఉన్నారు.

# పుట్టిన రోజు వేడుకకు హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 4/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి సొసైటీ సీఈఓ ఎం విశ్వనాథం మనవడి మొదటి పుట్టిన రోజువేడుకను ఎల్లారెడ్డిపట్టణ కేంద్రంలోని జెఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఘనంగానిర్వహించారుఈవేడుకకుమాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారా యణ హాజరై చిన్నారిని ఆశీర్వదించి తల్లి దండ్రులకుచిన్నారితాతఅయిన సిఈఓ వి శ్వనాథంకు శుభాకాంక్షలు తెలిపారుఈ కా ర్యక్రమంలోఆయనతో పాటుసొసైటీ చైర్మన్ ఏగులనర్సింలు వైస్ చైర్మన్ ప్రశాత్ గౌడ్ డై రెక్టర్లు చెన్నంగారిసుఖేందర్ రెడ్డిబాలరాజు లక్ష్మణ్ పొలు కోర్ననారాయణ కాంగ్రెస్ పా ర్టీ మైనారిటీ నాయకుడు అబ్దుల్ వహీద్ అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాలను నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత- ఎస్సై దీకొండ రమేష్



**ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 04(అక్షరం న్యూస్)**
పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని "ఉప్పరపల్లి" గ్రామంలో పోలీసులు మీ కోసం కమ్యూనిటీ అవగాహన సదస్సు నిర్వహించిన పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో సీసీ కెమెరాలు, సైబర్ క్రైమ్, షీ టీం, డైల్ 100, బాల్య వివాహాలు గంజాయి మరియు మత్తు పదార్దాల నియంత్రణ మరియు త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు సమన్వయంతో ఉండాలని సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడూ వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి బారి నుంచి వారిని కాపాడ వచ్చన్నారు. ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో గంజాయి లేదా మత్తు పదార్థాల వినియోగం అధికంగా కావడంలో నేడు ఇది సామాజిక సమస్యగా పరిగణించ బడుతోంది. ఇలాంటి సామాజిక సమస్యల్ని రూపుమాపడంలో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావల్సి వుంటుందని ఇందులో భాగంగా ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, నకిలీ విత్తనాలు రవాణా, ఐడి లిక్కర్ వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా ఎవరినైనా గమనిస్తే, వెంటనే 100 నెంబర్ కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు, సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, కావున గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. మహిళలపై నేరాలను మరియు సైబర్ క్రైమ్ వంటి నేరాలను ఎట్టి పరిస్థితిలో సహించేది లేదని అలాగే ప్రతి గ్రామంలోని ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు
గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, ఐడి లిక్కర్ సరఫరా, ఉత్పత్తి చేసిన వారిపై ఉక్కుపాదం మోపి వారి మీదషీట్లు కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ యువత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.లి

# చారిత్రిక ఆనవాళ్లు ప్రతిబింబించేలా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**యాత్రికులను ఆకర్షించేలా పాలేరు లేక్ పార్క్ వద్ద పనులు చేపట్టాలి..**
**పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లా అభివృద్ధికి చర్యలు..**
**పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్..**



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)**

జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చరిత్ర ప్రతిబింబించేలా అభివృద్ధి చేయాలని, ఆ దిశగా అధికారులు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించారు.నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు పార్క్, ఖమ్మం ఖిల్లా వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, చారిత్రాత్మక ప్రాంతాల వద్ద సిమెంట్ కట్టడాలను తగ్గించాలని, అక్కడ చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో మన చరిత్ర ప్రతిబింబించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చారిత్రక ప్రాంతాల సందర్శకులకు మన చరిత్ర తెలిసే విధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అన్నారు. బౌద్ధ స్తూపం వద్ద ఓపెన్ ఎయిర్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని, అక్కడ వాకింగ్ పార్క్ ఏరియా అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. రాతి శిల్పాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు అధికంగా పర్యాటకులు వచ్చే విధంగా జాతీయ రహదారులలో, ముఖ్యమైన కూడలీల వద్ద సమాచార బోర్డులు, పర్యాటక ప్రాంతాలకు దారి చూపించే సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. మన చరిత్ర తెలిసే విధంగా చారిత్రాత్మక ప్రాంతాల వద్ద బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులు, వసతుల కల్పన చేయాలన్నారు.

ప్రపంచంలోని ఎథెన్స్ లోని పార్థినన్, ఈజిప్టు కర్నాక్ టెంపుల్ వద్ద అక్కడి చరిత్ర తెలిసే విధంగా అద్భుతంగా ఏర్పాట్లు చేశారని, అదేవిధంగా మన జిల్లాలోని చారిత్రక ప్రాంతాలలో కూడా ప్రజలకు సులువుగా చరిత్ర అర్థమయ్యే విధంగా ఏర్పాట్లు చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాలేరు లేక్ పార్కు వద్ద ఉన్న పాత నిర్మాణాలకు కావాల్సిన మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సందర్శన ప్రాంతాలుగా తీర్చి దిద్ది, చక్కటి ప్రాంతం సందర్శించిన అనుభూతి కలిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు పార్క్ వద్ద అవసరమైన టాయిలెట్ బ్లాక్, టికెట్ కౌంటర్, ముఖ్యమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సందర్శకుల బోటింగ్ కు చర్యలు చేపట్టాలని, కాటేజీ ల నిర్మాణానికి ప్రణాళిక చేయాలని తెలిపారు.ఖమ్మం ఖిల్లా వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాత్రికేయులు, ఉద్యోగులు, జిల్లాలోని ఇతర ప్రముఖులు పలుమార్లు ఖమ్మం ఖిల్లాను సందర్శించేలా కార్యక్రమాలు రూపొందించాలని, పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లాను అభివృద్ధి చేసేందుకు అక్కడ నాలుగు నుండి ఐదు వ్యూ పాయింట్ లను అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖిల్లా చుట్టూ ఫెన్సింగ్ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోప్ వే నిర్మాణానికి సమస్యల పరిష్కారం త్వరితగతిన చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఆర్కిటెక్చర్ వి. సత్య శ్రీనివాస్, సీనియర్ ఇంజనీర్ వెంకటేష్, టూరిజం శాఖ డిఇ లు ఎన్. రామకృష్ణ, ఎం. వి. శ్రీధర్, పురవాస్తు శాఖ ఏడి లు బి. మల్లు నాయక్, ఎన్. నర్సింగ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలకు సంబంధించిన వివరాలను ప్రజలు పోలీసులకు తెలియజేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 04:**
నేరాలకు సంబంధించిన వివరాలను పోలీసులకు తెలియజేయాల్సిన బాధ్యత ప్ర-ఒక్కరిపై ఉందని విలేజ్ పోలీస్ ఆఫీసర్ కె.నర్సయ్య అన్నారు. మండలంలోని మాదారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సైబర్ నేరాలు, నిషేదిత గుట్కా, గంజాయి, రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై పోలీసులు మం గళవారం గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాంలో వివిధ అంశాలకు సంబంధించిన ఇబ్బందుల పోలీసులకు తెలియజేయాల్సిన బాధ్యత గ్రామస్తులపై ఉందన్నారు. కార్యక్రమంలో కారోబార్ బాల్నే రాజేష్, మహిళ సంఘా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

## ఏసిపి కృష్ణ యాదవ్





**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 04(అక్షరం న్యూస్)**
నిఘా నీడలో కనగర్తి గ్రామం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోగల కనగర్తి గ్రామంలో పోలీసులు మీకోసం అనే భాగంగా మేము సైతం ప్రజలతో భాగస్వామ్యం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఒక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ గ్రామాలలోనేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్రపోషిస్తాయి అని అన్నారు ప్రజల సహకారం తో 15 సీసీ కెమెరాలను ఏర్పాటు. చేసుకోవడం మంచి సుదినమని సీసీ కెమెరాలను మరియు సీఐ సుబ్బారెడ్డి ఎస్ఐ దీకొండ రమేష్ ..గ్రామ ప్రజలతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఏసీపి మాట్లాడుతూ. కనగర్తి గ్రామంలో లో సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతల ను అభినందించారు. మరియు..... పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు లేని గ్రామాల్లో, కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి,ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు, వ్యాపారస్తులు, సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. దేశంలోనే సీసీ కెమెరాల ఏర్పాటు లో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. సీసీ కెమెరాల ద్వారా ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని, ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపినారు. సీసీ కెమెరాలు నేరా నియంత్రణలో ఎంతో ముఖ్య పాత్ర వహిస్తాయన్నారు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి దొంగతనాలకు నేరాలకు పాల్పడే వారిని ప్రస్తుత పరిస్థితుల్లో సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతంలో నేరాలు, దొంగతనాలు చేయడానికి నేరస్తులు భయపడుతున్నారని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో కీలకమైన కేసులు చేదించడం జరిగిందన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు ఇట్టి సీసీ కెమెరాలు ప్రతి గ్రామంలో పెట్టుకునే విధంగా ప్రజలు అవగాహన తీసుకురావాలని మీడియా మిత్రులను కోరినారు.కనగర్తి గ్రామంలో 15 సీసీ కెమెరాలు ఏర్పాటు కు కృషి చేసిన ఎస్ఐ దీకొండ రమేష్ ని మరియు విలేజ్ కానిస్టేబుల్ రాజు యాదవ్ ను అభినందించినారు సిసి కెమెరాలు ఏర్పాటు కు పూర్తి సహకారం అందించిన వారికి అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోత్కపల్లి ఏఎస్ఐ రత్నాకర్ కానిస్టేబుల్ హరీష్ ,అశోక్ ,శివశంకర్, రాజేందర్, తేజస్విని. మరియు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# మంచిరేవులో ఘనంగా మల్లన్న జాతర

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 04 / అక్షరం న్యూస్ :**
మంచిరేవుల గ్రామంలో కన్నుల పండుగగా మల్లన్న జాతర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ జాతరలో పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లన్న స్వామిని వారు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మల్లన్న స్వామి జాతరలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి యేడాది నిర్వహించే ఉత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ మల్లన్న స్వామి జాతరలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కె. రాము, కె వినోద్, పి. రమేష్, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# తబితా ఆశ్రమం లో ఉన్న పిల్లలను ఎగ్జిబిషన్ కి తీసుకెళ్ళిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వహకులు

**చదువు తో పాటు ఆహ్లాదం, విజ్ఞానం,సామాజిక స్పృహ మరియు క్రీడలు అవసరం**

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఫిబ్రవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని లో గత కొన్ని వారాలుగా నడుస్తున్న ఎగ్జిబిషన్ కి రామగుండం లోని తబితా ఆశ్రమం లో ఉన్న పిల్లలను సోమవారం రాత్రి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో తీసికెళ్ళి ఎగ్జిబిషన్ లోని వివిధరకాల విద్యా, వైజ్ఞానిక, క్రీడలకు సంభందించిన వస్తువులను వారికి ఇప్పించడం జరిగిందని ఆ సంస్థ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తబితా ఆశ్రమంలో ఉన్న పిల్లలు చదువుతున్నప్పటికిని వారు ఆశ్రమానికె పరిమితం కాకుండా వారికి ఎగ్జిబిషన్ లో ఉన్న పలు రకాల ఆటలను, స్టాల్స్ ను చూపెట్టి అవగాహన కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వారికి చదువు తో పాటు ఆహ్లాదం, క్రీడలు, విజ్ఞానం అవసరం అని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఈ ఆశ్రమంలో ఉన్న పిల్లలు పైచదువులు చదివి ఉన్నత స్థాయి కి ఎదిగేందుకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వహకులు మారుపల్లి నవీన్ కుమార్, రెణికుంట్ల నరేంద్ర, వై.లెనిన్, హెల్పింగ్ హాండ్స్ శ్యామ్, తో పాటు ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ విమల దంపతుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

తబితా ఆశ్రమ పిల్లలకు ఉచితంగా ఎగ్జిబిషన్ సందర్శనకు అవకాశం కల్పించిన అస్లాం కి దినేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# సింగరేణి వారసులను అరిగోస పెడుతున్న రెవంత్ రెడ్డి సర్కార్...

**= మారుపేర్ల బాధితులకు పది రోజుల్లో న్యాయం చేస్తామని మాటతప్పనా కాంగ్రెస్ ప్రభుత్వం**

**= రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఫిబ్రవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మారుపేర్లు, విజిలేన్స్ ఎంక్వరి పేర సింగరేణి కార్మికుల వారసులను ఉద్యోగాలు కల్పించకుండా రెవంత్ రెడ్డి సర్కార్ సింగరేణి యాజమాన్యం అరిగొస పెడుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కారుణ్య నియామకాల్లో డిపెండెంట్ ఉద్యోగ బాధితులకు మారుపేర్లు విజిలెన్స్ పెండింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ గోలెట్ నుండి కొత్తగూడెం కు పాదయాత్రకు గోదావరిఖని మున్సిపల్ చౌరస్త వద్ద మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి ప్రారంభం లో సంస్దలో పనిచేయాడాని భయపడేవారని ... ఎవ్వరు కుడా అనాడు గనిలో పనికి వేల్లినా వారు తిరిగి ప్రాణాలతో బయటకు వస్తరన్నా ఆశలేకుండా ఉండేదన్నారు. సింగరేణి యాజమాన్యం 30 సంవత్సరాల క్రితం నిరాక్షరాస్యులుగా ఉన్న వారిని మారుపేర్లతో సింగరేణి యాజమాన్యం విధులోకి తీసుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ టిడిపి హాయంలో కాలరాసీనా సింగరేణి వారసత్వ ఉద్యోగాలను తిరిగి పునరుద్ధరించి కారుణ్య నియమకా పెరుతో కార్మికుల వారసుల ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు.









తొలి సిఎం కేసీఆర్ సింగరేణి సంస్దలో పని చేస్తున్న కార్మికుల సంబంధించిన మారుపేర్ల విషయంలో సింగరేణి సంస్థ ఈ సమస్యను పరిష్కారం చేయాలని సర్క్యూలర్ జారి చేసిందని చెప్పారు. గత ఎన్నికల ప్రచారం నేటి ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి కోల్ ప్రాంతంలోని 15 మంది ఎమ్మెల్యే లను గెలిపిస్తే సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని వారసులకు మారుపేర్లు విజిలెన్స్ ఎంక్వేరీలు లేకుండా 10 రోజుల్లో పరిష్కారం చేస్తామని మాట ఇచ్చి సంవత్సర కాలం గడుసున్న ఈ సమస్య పరిష్కారం చేయాలేదన్నారు. రెవంత్ రెడ్డి మాటాలు నమ్మి కాంగ్రెస్ పార్టీ ని ఎమ్మెల్యేలను గెలిస్తే కారుణ్యనియామాకాల బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నరన్నారు. వారసత్వం ఉద్యోగరాక శ్రీధర్ చనిపోతే ఈ ప్రభుత్వం ఈ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు మాట్లాడాటంలేదన్నారు. సమస్య పరిష్కారం కోసం గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం సర్క్యులర్ ఇచ్చిన అనేక రకాల కొర్రిలు పెడుతూ కార్మకుల వారసులను కాంగ్రెస్ సింగరేణి యాజమాన్యం అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వెంటనే మారుపేర్ల సమస్యను పరిష్కారం చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ పక్షాన ఆయన డిమాండ్ చేశారు. రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టికి సింగరేణి కార్మికులు తగిన గుణపాఠం చేబుతారన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు అచ్చే వేణు నారాయణదాసు మారుతి కౌటం బాబు కుడుదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ను పరామర్శించిన ఆదిలాబాద్ సిపిఎం కార్యదర్శి.. నవ తెలంగాణ బృందం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 4 అక్షరం న్యూస్:**

మండలంలోని చిన్నరాతుపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తన కుడి కాలును కోల్పోయినాడు ఈ విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ సిపిఎం పార్టీ కార్యదర్శి దర్శనాల మల్లేష్, నవతెలంగాణ మాజీ మేనేజర్ ఏ దయాకర్, ఆదిలాబాద్ నవతెలంగాణ దినపత్రిక డెస్క్ ఇంచార్జ్ ఆర్ దత్తాత్రి, నవ తెలంగాణ సబ్ ఎడిటర్. జి మహేష్, కే రాజన్న లు మంగళవారం కరీంనగర్లో ఆసుపత్రిలో ట్రీట్మెంట్ తీసుకొని విశ్రాంతి తీసుకుంటున్న రాజశేఖర్ ను పరామర్శించి ఆర్థిక సహాయంగా 9000 రూపాయలు ఆయన చేతికి అందించారు ఆయన కుటుంబ ఆర్థిక స్థితిగతులను బట్టి సాయం అందించారు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు ధైర్యం కోల్పోకుండా ఉండాలని కోరారు

# ఓటర్ జాబితా పై అవగాహన సదస్సు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 4 అక్షరం న్యూస్:**

మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డువైజు ఓటర్ జాబితాను ఫైనల్ చేయడానికి శ్రీరాంపూర్ మండలంలోని వివిధ పార్టీ ప్రజా ప్రతినిధులతో ఎంపీడీవో సమావేశం నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్ మనోహర చారి, సూపర్డెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ రంగురవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జి సదయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జి రాజ కొమురయ్య, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ సంపత్, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, సునీల్ రావు, బైరం రమేష్ ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం రథసప్తమి వేడుకలలో కోలాటం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తిరుమల తిరుపతి దేవస్థానం రథసప్తమి వేడుకలలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామీ సన్నిధిలో రామగుండం పారిశ్రామిక ప్రాంతవాసులకు కోలాటం ఆడే అవకాశం లభించింది. కార్యక్రమంలో కోలాటం మాస్టర్ మేడి తిరుపతి ఆధ్వర్యంలో గోదావరిఖని, 8ఇంక్లైన్ కాలనీ మరియు రామగుండం, మంచిర్యాల తదితర ప్రాంతాల నుండి 200 మందికి స్వామీ వారి వాహన సేవలయందు కోలాటం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామీ వారి 4మాడ వీధుల యందు వివిధ వాహన సేవల యందు కోలాటం ఆడారు. సూర్యప్రభ వాహనం, హనుమాన్ వాహనం, గరుడ వాహనం, చంద్రప్రభ వాహనం తదితర వాహనముల ముందు కోలాటం ఆడటం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయ లక్ష్మి, ప్రమీల, లత, అన్నపూర్ణ, క్రాంతి, లక్ష్మి కళ, వెంకట్ రెడ్డి, భవాని శ్రీను తదితర కోలాటం సభ్యులు 200 మంది పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో ఆర్ ల పి రివ్యూ సమావేశం..




**హుస్నాబాద్ /సిద్దిపేట ఫిబ్రవరి 04(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ లోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మెప్మా ఆర్ పి రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 25 ఫిబ్రవరి 2025 నాటికి ఇచ్చిన లక్ష్యాలను,కొత్త సంఘాల ఏర్పాటు మరియు బ్యాంక్ రుణాల పంపిణీ ని పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ హన్మంత రెడ్డి, ఏడిఎంసి సంతోషి, టీఎంసీ రాజు ముత్యాల మరియు ఆర్ పి లు పాల్గొన్నారు.

# పలువురు తహసిల్దార్ల బదిలీ




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 04 అక్షరం న్యూస్:**

రామగిరి తహసిల్దార్ రామచంద్రరావును బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అలాగే పెద్దపల్లి జిల్లాలోని పలువురు తాసిల్దార్లను బదిలీ చేస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులను జారీ చేశారు. ఇందులో జగదీశ్వర్ రావు పెద్దపల్లి కలెక్టరేట్ సూపరిండెంట్ నుండి శ్రీరాంపూర్ తహసిల్దార్ , జె. సునీత సూపరిండెంట్ ఆఫ్ కలెక్టరేట్ నుండి ఓదెలకు, ఎండి వకీల్ కాల్వ శ్రీరాంపూర్ నుండి ధర్మారం కు, బి రామచంద్రరావు రామగిరి నుండి సుల్తానాబాద్ కు, బి మధుసూదన్ రెడ్డి సుల్తానాబాద్ నుండి ముత్తారంకు, బి సుమన్ ముత్తారం మండలం నుండి రామగిరి మండలానికి, ఎండి ఆరిపోద్దిన్ ధర్మారం మండలం నుండి పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కు సూపర్డెంట్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# అర్హులైన దివ్యాంగులు సదరం స్లాట్ వినియోగించుకోవాలి

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 04 అక్షరం న్యూస్**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి 06-02-2025 మరియు 20-02-2025 రోజులలో పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పటల్ యందు మరియు తేదీ 14-02-25 మరియు తేది: 28-02-2025 రోజులలో సదరం క్యాంపుల నిర్వాహణ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, గోదావరిఖని రూమ్ నం 111 రామగుండం నందు నిర్వహించబడునని జిల్లాలో దివ్యాంగులకు పరీక్షలను సదరం క్యాంపులు నిర్వహించి మరుసటీ రోజు సాయంత్రం సదరం సర్టిఫికెట్ లను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయమునందు ఇవ్వబడునని కావున దివ్యాంగులకు మీ సేవా ద్వార స్లాట్ బుక్ చేసుకోవడానికి తేదీలను విడుదల చేయుట జరిగింది కావున జిల్లాలోని దివ్యాంగులు గతంలో సదరం సర్టిఫికెట్స్ తీసుకొని కాలపరిమితి టెంపరరీ సర్టిఫికెట్స్ అయిపోయిన వారు మరియు కొత్తగా సదరంసర్టిఫికట్ కావలసినవారు ముందుగా అయా మండలాల పరిధిలోని వారు సంబందిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో మరియు పట్టణ పరిధిలోని వారు పట్టణ ఆరోగ్య కేంద్రాలలోని డాక్టర్లతో వికలాంగత్వ నిర్ధారణ పరీక్ష చేయించుకొని ఏదైనా మీసేవా సెంటర్ కు వెళ్ళి సదరం వైకల్యం అంచనా మరియు ధృవీకరణ పత్రం స్లాట్ బుక్ చేసుకోవచ్చునని ఇందుకోసం ధరఖాస్తుదారు ప్రాదమిక వికలాంగత్వ పరీక్ష కాపి మరియు ఆధార్ కార్డు కాపిని మీసేవా సెంటర్ కు తీసుకెళ్లాలని అన్నారు దివ్యాంగులు అంతకుముందే సదరం సర్టిఫికేట్ దృవీకరణ పత్రిక కలిగి ఉంటి లేదా వైకల్యం అంచనా వేయబడి వైకల్యం యొక్క అర్హత శాతం కంటే తక్కువగా ఉంటే స్లాట్ బుకింగ్ తిరస్కరించబడుతుందని తెలిపారు తెలియజేసిన పత్రములు కచ్చితంగా మీ వెంట తీసుకొనిరాగలరు 1. మీ సేవ సదరం స్లాట్ బుకింగ్ రసీదు మరియు ఇంతకు మునుపే మీ సేవా కేంద్రములో స్లాట్ బుక్ చేసినట్లయితే మీరు ఇచ్చిన రిజిష్టర్ మొబైల్ నెంబరుకు డిపార్ట్ మెంట్ ద్వారా క్యాంపు యొక్క వివరాలు వస్తాయి మెసేజ్ ద్వారా కనుక అట్టి మొబైల్ ఫోను ను తప్పని సరిగా తీసుక రావాలి ఈ దఫా సదరం నిర్వాహణ స్థలం ప్రభుత్వ హాస్పిటల్ పెద్దపల్లి అని ఉన్నప్పటికీ పై తేదిలలో అనగా 14/02/2025 మరియు 28/02/2025 నాడు స్లాట్ బుక్కు అయినవారు మాత్రమే ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ -గోదావరిఖని రామగుండం నందు హాజరు కావాలని అన్నారు 2. ఆధార్ కార్డు జిరాక్స్ మరియు పాస్ పోర్ట్ సైజు ఫోటో 3 సరోజినీ దేవి హాస్పిటల్ ఎన్ఐహెచ్ హెచ్ మరియు జిరాక్స్ లు తీసుకొని రావాలి సూచించారు 4. శారీరక వికలాంగులు వికలత్వమునకు సంబందించిన మెడికల్ రిపోర్టులు ఎక్సరే రిపోర్టులు తీసుకొని రావాలన్నారు 5.మెంటల్ ఇల్నెస్ 2 ఎమ్మారై సిటీ స్కానింగ్ లేదా ఐయాంహెచ్ ఎర్రగడ్డ హైదరాబాద్ నందు ఇచ్చిన రిపోర్ట్స్ ఓరిజినల్ మరియు జిరాక్స్ లు తీసుకొని రావాలి 6. వికలాంగత్వ అర్హత లేనివారు మీ సేవా సెంటర్ నందు స్లాట్ బుక్కు చేసుకోని సదరం క్యాంపునకు వచ్చి హాజరు అయినట్లయితే ప్రస్తుతం జిల్లా స్థాయిలో ఒకసారి మాత్రమే అవకాశం ఉన్నందున భవిష్యత్తులో నిజముగా వికలత్వం అర్హత కలిగినప్పుడు అవసరం ఉన్నప్పుడు క్యాంపునకు హాజరు అయ్యే అవకాశం లభించకపోవచ్చును కావునా వికలత్వం అర్హత గల వారు మాత్రమే స్లాట్ బుక్కు చేసుకొనగలరని తెలిపారు తేది 05-02-2025 రోజున జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉదయం: 11.35 నిమిషాలకు నుండి మీ సేవ ఈ సేవా కేంద్రమునకు వెళ్ళి లబ్దిదారులు వెళ్ళి స్లాట్ తేదిలను బుక్ చేసుకోగలరన్నారు

# సమతుల్య ఆహారంతో ఆరోగ్య భద్రత

## పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ. క్రెసెంట్‌లో ఫుడ్ ఫెస్టివల్



**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 4 అక్షరం న్యూస్**

ప్రతి వ్యక్తి సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా వారికి ఆరోగ్య భద్రత ఉంటుందని పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ తెలిపారు. పెద్దపల్లి సుభాష్ నగర్ క్రీసెంట్ హై స్కూల్ లో మంగళవారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏసిపి జి.కృష్ణ, సిఐ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తీసుకోవాల్సిన ఆహారం, ఆహార పద్ధతుల గురించి వివరించారు. పాఠశాల సీఈవో తహబిలాల్ సమతుల్య ఆహారం ఇచ్చే బాధ్యత, వారి ఆరోగ్యం పట్ల తల్లిదండ్రుల పాత్ర గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు డిజిటల్ క్లాస్ రూమ్స్ ప్రారంభించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి పాఠశాలలో ప్రతి క్లాసులో పూర్తిస్థాయిలో డిజిటల్ క్లాస్ రూమ్స్, టీచర్స్ కి టాబ్స్ అందించి తరగతుల్లో విద్యా బోధన జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జమీరుద్దీన్, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఆర్ సి క్యాలెండర్ ఆవిష్కరణ




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 04 అక్షరం న్యూస్**

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బూర్ల వంశీ ఆదేశాల మేరకు మంగళవారం కమన్పూర్ మండలం లోని అన్ని ప్రభుత్వ శాఖలలో,పోలీస్ స్టేషన్లో,ప్రభుత్వ ఆసుపత్రిలో,గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్లో ఎన్ హెచ్ ఆర్ సి క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి స్టేట్ సెక్రటరీ ఓడేటి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధనకార్యదర్శి కమలాకర్,జిల్లా నాయకులు తాటిపాముల రాజ్యలక్ష్మి, కమాన్ పూర్ మండల అధ్యక్షులు తాటిపాముల శ్రీనివాస్, మాటూరి సంతోష్ కుమార్,నీలి రమేష్,భోగి సాంభరాజులు పాల్గొనడం జరిగినది. ప్రజలకు ఎక్కడ అన్యాయం జరినా ఎన్ హెచ్ ఆర్ సి ప్రశ్నించడానికి స్వచ్ఛందంగా,నిజాయితిగా ముందు ఉంటుంది అని తెలియజేయటం జరిగింది.అలాగే ఎటువంటి సమస్యలు ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం జరిగేలా భాధితులకు అండగా ఉంటుందని అన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కడారి ప్రభాస్



**హనుమకొండ/ భీమదేవరపల్లి/ఫిబ్రవరి 04(అక్షరం న్యూస్):**

ఎమ్మార్పీఎస్ భీమదేవరపల్లి మండల అధ్యక్షుడిగా ముత్తారం గ్రామానికి చెందిన కడారి ప్రభాస్ నియమి తులయ్యారు. మండలంలోని ముల్కనూరులో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి నియామక పత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణ అమలుకై ఈనెల 7న హైదరాబాద్ లో జరిగే 'వేల గొంతులు లక్ష డప్పుల' మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఇందులో ఐలపాక స్వామి, పార్నందుల మహేందర్, గజ్జల వెంకటస్వామి, తాళ్ల పెల్లి ఆశీర్వాదం, కనకం రాజ్ కుమార్, దిలీప్ ,రమేష్ గజ్జల రవీందర్ ఉన్నారు.

# ఓదెల తాసిల్దార్ గా జె సుజాత

**. ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 04(అక్షరం న్యూస్)**



ఓదెల మండల రెవెన్యూ అధికారిగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరిండెంట్ గా పనిచేస్తున్న జె సునీత ను ఓదెల తాసిల్దారుగా బదిలీ చేసిన కలెక్టర్ కోయ హర్ష ఓదెల మండలంలో తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న బి యాకన్న ను కలెక్టర్ కార్యాలయానికి బదిలీ చేశారు

## లాభసాటి పంట ఆయిల్ ఫామ్ సాగు పెంపుకు

# ప్రణాళికాబద్ధంగా చర్యలు

..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ పంట సాగు పూర్తి చేయాలి

ఆయిల్ ఫామ్ సాగుకు డ్రిప్ సౌకర్యం కల్పన వేగవంతం చేయాలి

ప్రతి మండలంలో అవసరమైన మేర యూరియా స్టాక్ అందుబాటులో పెట్టుకొవాలి

ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్, ఎరువుల లభ్యత పై రివ్యూ నిర్వహించిన కలెక్టర్




**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -04 అక్షరం న్యూస్**

జిల్లాలో లాభసాటి పంట ఆయిల్ ఫామ్ సాగు పెంపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్,ఎరువుల లభ్యత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రస్తుత సంవత్సరంలో మన జిల్లాలో 750 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ జరిగిందని, ఈ సంఖ్యను నిర్దేశిత లక్ష్యం మేరకు 1000 ఎకరాలకు తీసుకొని పోవా లని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతి పై వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, దాని సాధన కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలో పెద్ద రైతులను ముందుగా లక్ష్యం చేసుకొని, ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ఉపయోగాలు వివరిస్తూ, వారిలో ఉన్న భూమిలో కొంత మేర ఆయిల్ పామ్ కు డైవర్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కనబర్చే రైతుల నుంచి త్వరితగతిన మొక్కలకు, డ్రిఫ్ట్ కు డీడీ లు కట్టించాలని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుకు సబ్సిడీ అందేలా చూడాలని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రైతులకు అవసరమైన మేర ఎరువుల స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు. మ ప్రతి మండలంలో అవసరమైన మేర యూరియా స్టాక్ అందుబాటులో పెట్టుకొవాలని, ఎక్కడ ఎటువంటి కొరత రావడానికి వీలు లేదని అన్నారు. మండలంలో ప్రైవేట్ వ్యాపారుల వద్ద ఉన్న స్టాక్ తనిఖీ చేస్తూ ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎరువుల కొరత సంబంధించి ఎక్కడైనా చిన్న సమస్య వచ్చిన వెంటనే స్పందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పంటల క్రాప్ బుకింగ్ పకడ్బందీగా పూర్తి చేయాలని, ఏం పంటలు ఎంత విస్తీర్ణంలో సాగు అవుతున్నాయో పక్కా వివరాలు మన వద్ద ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి.హెచ్.ఎస్.ఓ జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను నిరసిస్తూ బడ్జెట్ పాత్రల దహనం




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఫిబ్రవరి నెల 1న పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన కార్మిక ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ మంగళవారం సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ ఆద్వర్యం లో రామగుండం లో బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి. ఎం రామాచారి మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రజా కార్మిక ,రైతు వ్యతిరేక బడ్జెట్ అని ఉపాది అవకాశాలు పెంచే దిశగా లేదని ,అసంఘటిత కార్మికుల సంక్షేమం,కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాలు పెంపు,రైతుల గిట్టు బాటు ధర తదితర అంశాలను ప్రస్తావించ లేదని,దేశం ఆర్థిక అభివృద్ధి చెందడానికి ప్రజల కొనుగోలు శక్తిని పెంచే ఎలాంటి ప్రస్తావన లేదని, దేశానికి పట్టుకొమ్మలు లాంటి ఇన్స్యూరెన్స్ రంగంలో 100,శాతం ప్రవేట్ పెట్టు బడులు శ్వానుస్తున్నారని ఇలాంటి చర్యలు మానుకోవాలని ,ప్రజల కార్మికుల కొనుగోలు శక్తిని పెంచే విధంగా,ఉపాధి అవకాశాలను పెంచే విధంగా బడ్జెట్ సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం రామాచారి,జిల్లా కమిటీ సభ్యులు ఎన్.బిక్షపతి,ఏరియా కమిటీ నాయకులు పి. నాగ లక్ష్మి, గిట్ల లక్ష్మారెడ్డి,తుంగపింది మల్లేష్,నాయకులు మార్త పోచం, మాగ్గిడి ఎల్లయ్య,దాసరి కృష్ణ,కీర్తి వెంకటేష్,నర్సింగ్, రాములు. సిహెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆటో డ్రైవర్లు చెత్త సేకరణ విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా పనిచేయాలి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్వచ్ఛ ఆటో డ్రైవర్లు చెత్త సేకరణ విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా పని చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి )జె. అరుణ శ్రీ ఆదేశించారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ లను సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును , అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సంధర్భంగా 36 వ డివిజన్ లో స్వచ్ఛ ఆటో గత కొన్ని రోజులుగా రెండు ట్రిప్పు లకు బదులుగా కేవలం ఒక ట్రిప్పు మాత్రమే పని చేస్తుండడం గమనించి హెచ్చరించారు. జి పి ఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా స్వచ్ఛ ఆటోలు , ట్రాక్టర్ల పని తీరును ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి సానిటరీ సూపర్ వైజర్లు , ఇన్స్పెక్టర్ లు సిబ్బంది పని తీరును పర్యవేక్షిస్తూ భాద్యతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. అలాగే 42 , 46 డివిజన్ లలో మురుగు నీటి కాలువలను పరిశీలించారు. ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రిలో లో డ్రైనేజ్ వ్యవస్థ పరిశీలించారు. నగర పాలక సంస్థ నిర్వహణకు వీలుగా ఆర్ %d% బి శాఖ సహకార%శీ%తో డ్రైనేజ్ ను ప్రధాన మురుగు నీటి కాలువతో అను సంధానం చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో నగర పాలక సంస్థ చేపట్టిన చెత్త తొలగింపు పనులను పరిశీలించారు. నిర్మాణం పూర్తయిన నైట్ షెల్టర్ పరిశీలించి ఉపయోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను ఆదేశించారు.

రామగుండం రైల్వే స్టేషన్ ఏరియా ప్రధాన రహదారి డివైడర్ లలో పెరిగిన ముళ్ళ చెట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ముళ్ళ చెట్లను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. అలాగే మున్సిపల్ ఆఫీస్ నుండి 5 ఇంక్ లైన్ వరకు కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులను పరిశీలించారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకు రావాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ ఎస్. ఇ. శివానంద్ , ఇ. ఇ. రామన్ , సానిటరీ ఇన్స్పెక్టర్ లు సునీల్ రాథోడ్ , కుమార స్వామి తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న తహసిల్దార్‌కు ఘన సన్మానం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 04 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం లో గత కొంతకాలంగా తాసిల్దార్ గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలను పొంది బదిలీపై సుల్తానాబాద్ మండలానికి వెళ్తున్నా తాసిల్దార్ బీ రాంచేందర్ రావు ని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించిన మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి , పన్నూర్ మాజీ ఎంపీటీసీ చిందం మహేష్, మాజీ సర్పంచ్ బుద్ధార్తి బుచ్చయ్య.

## ఘనంగా శ్రీ భగవద్గీత శ్లోక కంఠత పోటీలు...

- ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలోనిర్వహణ ...- ఆన్లైన్ లో పోటీల నిర్వహణ

- పోటీలలో విజేతల గా నిలిచిన - శ్రీ పాటిబండ్ల సీతారామయ్య హై స్కూల్, గుంటూరు, విద్యార్థులు.

- పోటీల నిర్వహణకు ఆసక్తి కలిగిన పాఠశాల,కళాశాల యాజమాన్యం వారు ట్రస్టుచరవాణి లో సంప్రదించగలరు.



**-జ్యోతి నగర్ ఎన్ టి పి స ఫిబ్రవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఇందిరమ్మ కాలనీ, ఎన్ టి పి సి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల ఆన్లైన్లో నిర్వహించిన పాఠశాల స్థాయి శ్రీ భగవద్గీత శ్లోక కంఠత పోటీలలో శ్రీ పాటిబండ్ల సీతారామయ్య హై స్కూల్ గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ లోని విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా తరగతి వారిగా శ్రీ భగవద్గీత కంఠత శ్లోకాలు చూడకుండా అనర్గళంగా తెలిపి నిర్వాహకులు ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థల సభ్యులను, పాఠశాల యాజమాన్యాన్ని అబ్బురపరిచినట్లు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి స్వప్న మహేష్ ఒక్క ప్రకటనలో తెలిపారు. తరగతి వారీగా ప్రథమ,ద్వితీయ, తృతీయ తో పాటు ప్రోత్సాహక బహుమతులను, ప్రశంస పత్రాలను త్వరలో కొరియర్ ద్వారా పంపించనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు రెండవ ప్రకటనలో తెలిపారు. పోటీలకు సంబంధించిన ట్రస్ట్ పత్రిక ప్రకటన కు స్పందించి భగవద్గీత కంఠత పోటీలు ఆన్లైన్ ద్వారా నిర్వహించిన పాఠశాల ప్రిన్సిపల్ పద్మజకు ట్రస్ట్ నిర్వాహకులు, సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. శ్రీ భగవద్గీత కంఠత శ్లోక పోటీలు -2025 నిర్వహణకు ఆసక్తి కలిగిన పాఠశాల,కళాశాలలు ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ చరవాణి నెంబర్లు 9704652590,8008715158.లకు సంప్రదించగలరని వారు కోరారు.

## కాగిత రహిత కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 04 అక్షరం న్యూస్:**

సింగరేణి సంస్థలో వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి ప్రవేశపెట్టనున్న ఇ-ఆఫీస్ విధానంలో భాగంగా సంస్థలోని వివిధ విభాగాల కార్యాలయాలలో కాగిత రహిత కార్యకలాపాలు నిర్వహించడానికి ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులకు అవగాహన కల్పించడం కోసం మంగళవారం జి.యం. కార్యాలయంలో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సులభతర కార్యాలయ విధానం అమలు చేయడంలో భాగంగా కాగిత రహిత సేవలు భద్రతతో నిర్వహించడమే కాకుండా, సకాలంలో సంబంధిత అధికారుల ఆమోదం పొందేలా ఇ-ఆఫీస్ విధానాన్ని రూపొందించారని అన్నారు. ఈ విధానం ద్వారా నోట్ ఫైళు ,, ఉత్తర ప్రత్యుత్తరాలు ఒక కార్యాలయం నుండి ఇంకో కార్యాలయానికి క్షణంలో పంపించడమే కాకుండా త్వరగా ఉన్నతాధికారుల ఆమోదం లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ఈ పద్ధతిలో అధికారులు నిర్వహించిన అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు, ఇతర కార్యకలాపాలు ఆన్లైన్లో భద్రంగా పొందుపరచబడతాయని తెలిపారు. ఈ విధానం ద్వారా కాగితాల వినియోగం చాలా వరకు తగ్గుతుందని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని అన్నారు. తదుపరి కార్పొరేట్ ఇ.ఆర్.పి. విభాగం ఐ.టి. మేనేజర్ ఎం.కిరణ్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఇ.ఆర్.పి. విభాగం డి.జి.ఎం. బి.హరప్రసాద్, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటుజిఎంలు గుంజపడుగు రఘుపతి, బండి సత్యనారాయణ, ఫైనాన్స్ ఏజిఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, డి.జనార్ధనరెడ్డి, పి.రాజారెడ్డి, కాశీవిశ్వేశ్వరరావు, బి.వి.సత్యనారాయణ, కె.ఐలయ్య, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, షబ్బీరుద్దీన్, ఆర్.రాజేశ్వరి, సుజీత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధాన కర్తలుగా ఉండాలి

### -హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 03 అక్షరం న్యూస్:**

జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధాన కర్తలుగా ఉండి, రాజకీయాలకు అతీతంగా ప్రజల పక్షాన పోరాడాలని హైకోర్టు న్యాయవాది, మాజీ వార్డు సభ్యులు ఇనుముల సత్యనారాయణ అన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ ను సందర్శించి, ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన మంథని ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించి సత్కరించారు. భవిష్యత్ లో ప్రెస్ క్లబ్ కు జర్నలిస్టులకు అవసరమైన న్యాయసహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్, ఉపాధ్యక్షులు బర్ల సంపత్ పటేల్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, కోశాధికారి తగరం రాజు, ఎన్నికల అధికారిగా వ్యవహరించిన పాత్రికేయులు కొమురోజు మారుతి, సీనియర్ పాత్రికేయులు కొమురోజు చంద్రమోహన్, ఆర్ల బాపు లకు సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి అనేది అత్యంత ప్రధానమైన వృత్తిని ఆయన తెలిపారు. రాత్రి పగలు తేడా లేకుండా వార్తల సేకరణలో జర్నలిస్టులు తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తూ, సమాజంలో అనునిత్యం ప్రజల సమస్యల పైన పోరాటం చేస్తూ, ప్రజల కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివని ఆయన గుర్తు చేశారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ సభ్యులు కంది కృష్ణారెడ్డి, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, ఒజ్జల శ్రీనివాస్, సిలివేరి మహేందర్, కేసారపు రవి, తదితరులు పాల్గొన్నారు.

# వైరా మండలంలో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలి..





### రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఆదేశించిన కొనుగోలు లేదు -రైతులు నిరసన ...

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి వైరా/4 (అక్షరంన్యూస్)**

:- వైరా మండలం లో విప్పలమడక, సిరిపురం గ్రామాలలో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు నిరసన వ్యక్తం చేశారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని మంత్రులు ప్రకటించిన అధికారులు కొనుగోలు చేయడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం వైరా మండలం విప్పల మడక గ్రామం లో ధాన్యం రాశులు వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం రాసులు జనవరి 31 వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది చివరి తేదీ గడువు కంటే నాలుగు రోజుల ముందుగానే కొనుగోలు నిలుపుదల చేశారు అని అన్నారు. వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో వరి నాట్లు అలస్యం కావడం వల్ల వరి కోతలు జనవరి రెండవ వారం లోకూడా జరిగాయి అని అన్నారు. మిగిలిన ధాన్యం కొనుగోలు సమస్య పై జిల్లా కలెక్టర్, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ దృష్టి కి రైతులు తీసుకువచ్చారు అని ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా అధికారులను రెవెన్యూ మంత్రి అందేశించిన ధాన్యం కొనుగోలు జరగడం లేదని అన్నారు ,మరో వారం రోజులు ధాన్యం కొనుగోలు గడువు ఇచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు పూర్తి అవుతుంది అన్నారు, విప్పలమడక మాజీ సర్పంచ్లు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంధి, ఎస్ కె జానిమీయా, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కొల్లా వెంకటేశ్వరరావు, రుద్రాక్షల వెంకటయ్య, దేవభక్తిని అర్జున్ రావు, భద్రయ్య, మురళి, సాంబశివరావు, రామారావు, పుల్లారావు, రైతులు పాల్గొన్నారు.

## కార్డుల డిజిటలైసే షన్ ప్రక్రియను సజావుగా చేపట్టాలి


### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 04:**

భూరికార్డుల పహాణీ డిజిటలైజేషన్ ప్రక్రియను సజావుగా తప్పులు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన రఘునాథపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోజూవారీ భూరికార్డులకు సంబంధించిన పహాణీల డిజిటలైజేషన్ విధానాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ ప్రక్రియను ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా వేగవంతం చేయాలని, సమగ్రంగా సరైన విధంగా డిజిటైజ్ చేయాలని ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని సందర్శించి, పరిశీలించారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీలకు సంబంధించిన రెండవ అనుబంధ ఓటరు జాబితాలో నమోదైన, నమోదు కాని ఓటర్ల వివరాల్లో మార్పులు, చేర్పులు వంటి వాటిని ఎలాంటి తప్పులు దొర్లకుండా, సక్రమంగా ఆన్లైన్ నమోదు చేయాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో తగిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట తహసీల్దార్ మోసిన్, డీటీ శంకర్,ఎంపీడీఓ శ్రీనివాసులు,ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## భవానీ సమేత మహా లింగేశ్వర స్వామి స్పటిక లింగం. ఆలయ మొదటి వార్షికోత్సవం.



**ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 04(అక్షరం న్యూస్)**

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని మహాలింగేశ్వర స్వామి (స్పటిక లింగం) ప్రథమ వార్షికోత్సవం తేదీ 5,6,7 వ తేదీల లో వరకు జరుపబడునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈనెల 5 వ తేదీ బుధవారం రోజున సార్వజనిక కుంకుమ పూజ కార్యక్రమం,6వ తేదీ న విశిష్ట చండీ హెూమం,7వ తేదీన మహాలింగేశ్వర స్వామివారికి మరియు రాధా రుక్మిణి సమేత రాజ వేణుగోపాల స్వామికి కళ్యాణం నిర్వహించబడును. ఈ మూడు రోజులు ఆలయం వద్ద మధ్యాహ్నం మహా అన్న ప్రసాద వితరణ చేయబడును. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ మహాదేవుని కృప కు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు..

## 20 డప్పులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే కాజీపేట



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 04 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు 20 డప్పులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య మాట్లాడుతూ వేల గొంతుకలు లక్ష డబ్బులు కార్యక్రమానికి భారీ ఎత్తున హాజరు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో శనిగర రమేష్ శంకర్ శ్రీనివాస్ కుమార్ రాజ్ నర్సు పునపాక శ్రీనివాస్ గంగారపు శ్రీనివాస్ గడ్డం ఓదెలు రామ్కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతిపక్షాలను సైతం ఆబ్బుర పరిచేలా కేంద్ర బడ్జెట్..

### తల్లాడ బిజెపి మండల అధ్యక్షులు చల్లా నాగులు.

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం కేంద్రంలోని రింగ్ రోడ్ సెంటర్ వద్ద తల్లాడ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చల్లా నాగుల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అధ్యక్షులు చల్లా నాగులు మాట్లాడుతూ ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దేశ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా ఉందని, చిన్న మధ్యతరగతి కుటుంబాలకు అధికమేలు చేస్తూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు అభివృద్ధి పదంగా నడిచేలా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్ కి మండల పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్ ప్రతిపక్షాలు

సైతం మెచ్చుకునేలా మహిళలు ఆర్థికంగా పెంపొందించడానికి కుటుంబ బాధ్యతలు తెలిసిన మహిళా గా నిర్మల సీతారామ మహిళల అభ్యుదయానికి కృషి చేస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఒకవైపు ప్రతిపక్షాలు మెచ్చుకుంటూ రాజకీయంగా తమ ప్రాబల్యం చాటుకునే విధానంలో బడ్జెట్ పైన ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయల రమేష్, నన్నపనేని శారద, సంగీతం సాయి చందు,ఆపద వెంకట రామారావు,వాడపల్లి నాగేశ్వరరావు, వేము అశోక్, చౌడా నాగేశ్వరరావు, గొల్లమందల నరేష్, గురునాథం,కటికి నరసింహారావు,బత్తుల బాలకృష్ణ, యద్దనపూడి శ్రీనివాసరావు, పులి వెంకటేశ్వర్లు, కాంపల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.




## ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి కాఫర్ వైర్ చోరీ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 04 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం బేగంపేట గ్రామ శివార్ లో గత రెండు రోజులు కితం ఎస్ఎస్ – 76/25 కేవీఏ ట్రాన్స్ పార్మర్ టాప్ పగలకొట్టి అందులోని కాపర్ వైర్ ను దొంగలు ఎత్తుకెల్లరు. ఈ మేరకు విద్యుత్ ఏ.ఈ కోరండ్ల మహేందర్ రెడ్డి తెలిపారు. కాపర్ వైర్ విలువ రూ. 10 వేల ఉంటుందన్నారు. కాఫర్ వైరు చోరీయైన విషయాన్ని అక్కడి రైతులు మంగళవారం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రామగిరి పోలీసు స్టేషన్ ల్9 ఫిర్యాదు చేశారు.

## మృతుడి నేత్రాలు దానం

**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 04 (అక్షరం న్యూస్)**



వార్త పత్రిక రిపోర్టర్ చెరుకు శంకరయ్య తండ్రి చెరుకు. రాజవీరు అనారోగ్యంతో మృతి చెందగామృతుడి నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు ఈ నేత్రాలను సదాశయ ఫౌండేషన్. ప్రతినిధులు.. ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మచారి ఆధ్వర్యంలో టెక్నీషియన్ ప్రదీప్ సహకారతో కార్నియాలు సేకరణ చేసి హైదరాబాదు ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ హై బ్యాంకుకు పంపించారు. దీనికి సహకరించిన చెరుకు సదానందం, తిరుపతి,సూత్రాల స్వామి . భార్య లక్ష్మి, కుమారులు కోడండ్లు చెరుకు శంకరయ్య -పద్మ, శ్రీనివాస్- కవిత, మహేష్- రాధిక, వీరాస్వామి- స్వప్న, పృథ్వీరాజ్- మాధవి మరియు కూతుర్లు అల్లుండ్లు సుజాత -శ్రీనివాస్, రాజేశ్వరి- సదయ్య,రజిత-రాజేష్ లకు,మనుమలు మనుమరాండ్లకు సహకరించినందుకు సదా హాస్య ఫౌండేషన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది

## వివాహ రీసెప్షన్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే షిండే



**మద్నూర్ / ఫిబ్రవరి 03 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

మద్నూర్ కేంద్రంలోని వివాహ రీసెప్షన్ కు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పాల్గొనడం జరిగింది. మంగళవారం రోజున మైథిలి ఫంక్షన్ హాల్ లో ఏర్పార్చిన శ్రీనివాస్ గౌడ్ తమ్ముడు వినోద్ గౌడ్ వివాహ రీసెప్షన్ లో పాల్గొని వధువు వరుడికి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ రీసెప్షన్ కు వచ్చిన వారితో షిండే మాట్లాడటం జరిగింది. మాజీ ఎమ్మెల్యే షిండే తో పాటు తాజా మాజీ సర్పంచ్ దరస్వర్ సురేష్, సూసైటీ మాజీ చైర్మన్ విజయ్ పాకల్ వార్, మైనారిటీ నాయకులు గఫ్ఫార్, సుల్తాన్, మొహమ్మద్, సుధీర్ వాగ్మారె, కంచిన్ హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

### కోవూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కి పాలాభిషేకం..




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి తల్లాడ/4 (అక్షరంన్యూస్)**

ఆదాయపన్ను పన్నెండు లక్షల రూపాయల వరకు పన్ను మినహాయింపు ఇచ్చినందుకు కృతజ్ఞతగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోవూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏనుకూర్ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కి పాలాభిషేకం నిర్వహించారు.. ఈసందర్భంగా కోవూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ పన్నెండు లక్షల రూపాయల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇవ్వడం మధ్యతరగతి ప్రజలకు ఉద్యోగులకు మేలు చేసినట్లయిందని ఆయన తెలిపారు.. ఈ బడ్జెట్ మూలంగా మధ్యతరగతి ప్రజల లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని ఆయన అన్నారు.. కేంద్ర బడ్జెట్ పై కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలపడం దెయ్యాలు వేదాలు వళ్ళించినట్లవుతుందని ఆయన విమర్శించారు. .కేంద్ర బడ్జెట్లో అన్ని రాష్ట్రాల ప్రజలకు మేలు కలిగే పథకాలను రూఫోన్ధించడం జరిగిందని ప్రజలలో బడ్జెట్ పై కేంద్ర ప్రభుత్వం పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు దేవిశెట్టి వెంకట కృష్ణారావు వాజినేపల్లి ధరగయ్య మండల సీనియర్ నాయకులు మోరెబోయిన కృష్ణ ఈసం రమేష్ పెదముక్కుల నర్సింహారావు బాణోత్ కిషన్ ఏర్పుల బిక్షం ముచ్చింతల గురవయ్య తదితరులు పాల్గొన్నారు...

## రీసెప్షన్ కార్యక్రమం లో పాల్గొన్న గడుగు గంగాధర్



**మద్నూర్ / ఫిబ్రవరి 03 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ కేంద్రంలోని శ్రీనివాస్ గౌడ్ తమ్ముడి వివాహ రీసెప్షన్ కార్యక్రమం లో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ పాల్గొనడం జరిగింది.మంగళవారం రోజున స్థానిక మైథిలి ఫంక్షన్ హాల్ లో వధువు, వరుడికి గడుగు గంగాధర్ శుభాకాంక్షలు తెలిపారు. ఫంక్షన్ హాల్ లో వచ్చిన వారితో గడుగు గంగాధర్ మాట్లాడటం జరిగింది. వివాహ రీసెప్షన్ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ సాహెబ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివాజీ రాథోడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌలవార్ హన్మాండ్లు స్వామి, సుభాష్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రివేళలో రోడ్లపై తిరుగుతున్న 10 మందిపై కేసు నమోదు..

## నగరంలో విస్తృతంగా పోలీసు తనిఖీలు..: ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)**

పని లేకుండా అర్ధరాత్రి సమయాల్లో రోడ్లపై వాహనాలతో తిరుగుతున్న 10 మంది యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, బర్త్ డేల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై ప్రత్యేక దృష్టి సారించి సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశాలుఉన్నాయన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, సిటీ పోలీస్ యాక్ట్ ను ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. రాత్రివేళలో నిర్జన ప్రదేశాల్లో, వీధుల్లో సంచరించడం, వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఘర్షణలకు దిగడం, ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శ



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 04 (అక్షరం న్యూస్) ఓదెల**

మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున పరామర్శించిన గుండేటి ఐలయ్య యాదవ్ మొదటగా శానవండ గ్రామానికి చెందిన సీనియర్ ఉద్యమకారుడు మేకల శ్రీనివాస్ తండ్రి మేకల భూమయ్య మరణించగా మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మరియు జిలకుంట గ్రామానికి చెందిన ఆర్.టి.ఐ రిపోర్టర్ రాచర్ల తిరుపతి నానమ్మ రాచర్ల రాజమ్మ మృతి చెందిన సందర్భంగా మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి మరియు ఓదెల గ్రామానికి చెందిన వార్త రిపోర్టర్ చెరుకు శంకరయ్య తండ్రి చెరుకు రాజ వీరు మరణించగా అంత్యక్రియలో పాల్గొని మరియు కొలనురు గ్రామానికి చెందిన సీనియర్ ఉద్యమకారుడు జంగం కొమురయ్య యాదవ్ తల్లి జంగం కొమరమ్మ మరణించగా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ మరియు జిల్లా ఆర్ఎంపి పి.ఎం.పి విభాగ కన్వీనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మరియు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర జర్నలిస్టుల ఫోరం కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్ మరియు రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివు మరియు గోలి మోహన్ కుమార్ మరియు ఉడుత రాజయ్య చింతకుంట వెంకట్ రెడ్డి మరియు మ దూ రీ బా లు , తదితరులు పాల్గొ న డ%శీ% జరిగిన ది

# సుప్పులు - చక్కిలాలు

శ్రీకాకుళం ప్రాంతంలో చక్కిలాల్ని సుప్పులు అంటారని బూదరాజు రాధాకృష్ణ రాశారు. బహుశా చుట్టులు అనే అర్థంలో ఈ సుప్పులు ఏర్పడి ఉండొచ్చు.చక్కిలాలు, జంతికలు జంటకవుల్లాంటివి."తనకుగల్గు పెక్కు తప్పులు నుండగా/ ఓగు నేర మెంచు నొరులగాంచి /చక్కిలంబు గాంచి జంతిక నగినట్లు" అని వేమన పద్యం ప్రసిద్ధమే! చక్కిలానికి వంపులున్నాయని జంతిక నవ్విందిట. ఒక ప్రాంతం మాండలికాన్ని ఇంకో ప్రాంతం వారు హేళన చేయటం లాంటిదే ఇది. తమ మాండలికాల్ని రచయితలు సందర్భానుసారం ప్రయోగిస్తుంటే, ఇతర ప్రాంతీయులకూ అవి తెలుస్తాయి. తద్వారా భాషా గౌరవం పెరుగుతుంది.%"చక్కిల మనఁగను శష్కులి విలసిల్లు" - చక్కిలం అంటే, పిండి మెలిపెట్టి చేసే భక్ష్య విశేషం అని, దీన్ని సంస్కృతంలో శష్కులి అంటారని, సారెసత్తులు, జంతికలు, మణుగుబూలు ఒకటే నని అచ్చతెలుగు కోశం పేర్కొంది. ఈ శష్కులినే 'చక్కిలాల గిద్ద'లనే యంత్రంలో పెట్టి వత్తితే అవి జంతికలు. 'యంత్రిక' ప్రాకృత భాషలో 'జంతి ఆ' తెలుగు లో జంతిక అయ్యిందన్నారు పండితులు.

శ్రీనాథుడు హరవిలాసంలో "...కుడుములు లడ్డువంబులు చక్కిలాలు మోరుండలు ఖండంబు చలిమిడీ మండపప్పు" అంటూ చక్కిలాల్ని ప్రస్తావించాడు. గుండ్రంగా చేత్తో మెలితిప్పి చుడతారు కాబట్టి చక్రాలు - చక్కిలాలు సక్కిలాలు సకినాలుగా ఇవి తెలుగునాట ప్రసిద్ధి పొందాయి. సకినాల తయారీకి తెలంగాణాలో ప్రత్యేకత ఉంది. బియ్యప్పిండి, నువ్వులు, వాము, ఉప్పు కలిపి ముద్దగా చేస్తారు. కొద్దిగా పిండిని చేతుల్లోకి తీసుకొని నేర్పుగా గుండ్రంగా చుడతారు. "అరిశలు గాజాగాయలు చంద్రకాంతలూ - జంతిక చుట్టులు - జవుటులప్పాలూ - జిల్లెడగాయలూ - వల్లంకి మడుపులూ - కల కండ బూరెలూ - కజ్జముండ్రాళ్లూ" అంటూ

1910లో శ్రీ త్యాడ పూషవాడ్వీరవ భూవల్లభ కవి 'వెంకటేశ్వర పద ప్రార్థన' గ్రంథంలో స్వామికి పెట్టే నైవేద్యాలు అనేకం ప్రస్తావించాడు. ఇందులో జంతిక చుట్టులతో పాటు 'వల్లంకి మడుపు'ల్ని ప్రస్తావించాడు. చేత్తో వంకీలుగా చుట్టి తయారు చేసే సకినాలే ఇవి కావచ్చు. సకినాలు చుట్టే కళలో నేర్పరులకు తెలంగాణా సమాజంలో గౌరవం ఉంది.జంతికలు వత్తే గిద్దల్ని కారాచాచ, కారాల చిట్టి, కారాసు, పూసగొట్టం, మడుగు బూల గిద్దె, మునుగుబుల్ల చిట్ల, మురుకు అచ్చు, లంక శేగుల పీట, వాంపొళ్లు, సేవుపీట, సొండిగల అచ్చు, సొలిగ ఇలా పిలుస్తారు. ఈ పేర్లను బట్టి చక్కిలాలను కారంచుట్లు, కారప్పూస, మడుగుబూలు, మునుగుబూలు, లంకశేగులు, వాంపొళ్లు, సొండిగలు, సేవెలు, సోలిగలు ఇలా పిలుస్తారని అర్థం అవుతోంది. ఈ తెలుగు పేర్లన్నీ అదృశ్యం అయ్యాయంటే, ఆ మేరకు భాష మరణించిందని అర్థం.చక్కిలాలు లేదా జంతికల ముక్కల్ని కారాలు, కారాసులు, మురుకులు అంటారు. తెలుగులో 'మురు' అంటే తునక. ఈ మురుకులకు బెల్లం పాకం పట్టిస్తే మనో హరాలు అనీ, ముద్దగా చేస్తే పూసమిఠాయి అనీ, లడ్డూ కడితే పూసలడ్డూ అనీ పిలుస్తారు.

"మెఱసి యట్టుగ మీఁది చక్కిలాలు వెఱఁజి కైకొనె వీఁడె కదె / కఱమి కఱమి మనలు గంపల నురుగులు యెతిఁగి దొంగెలెయీతఁడె కదవె" అనీ, "చక్కిలాలు నురుగులు జలజల రాలగాను / వుక్కుమీరి కొట్టి గృష్ణుడుట్లెల్లాను" అనీ అన్నమయ్య చక్కిలాల్ని ప్రస్తావించాడు. అన్నమయ్య కుమారుడు పెదతిరుమలయ్య "సతుల పెద్ద కొప్పులు చక్కిలాల గంప"లన్నాడు. చక్కిలాలు, సకినాలు, సుప్పులు మూడు ప్రాంతాలకు ప్రాతినిధ్యం



వహిస్తూ, మన హస్తకళా నైపుణ్యానికి చిహ్నంగా ఉంటే, జంతికలు యాంత్రిక కళానైపుణ్యానికి చిహ్నంగా మొత్తం తెలుగు జాతికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.

# చిట్టి మనసుల్లో కలతలొద్దంటే..



కమలకు ఇద్దరు పిల్లలు పుట్టారనే సంతోషం నాలుగేళ్లకే ఆవిరైపోయింది. ఒకరి బొమ్మలు మరొకరితో పంచుకోకపోవడం, ఇద్దరూ ఎదుటివారిపై అసూయతో నిత్యం గొడవపడటం, నువ్వెందుకు వచ్చావ్..అనే స్థాయికి చేరింది వారి ప్రవర్తన. దీన్ని మొగ్గలోనే తుంచాలంటున్నారు నిపుణులు. వారిమధ్య బాల్యం నుంచే ప్రేమానుబంధాల్ని పెంచాలంటున్నారు.మొదటి బిడ్డను తల్లిదండ్రులు అపురూపంగా చూసుకుంటూ అడిగిందల్లా అందించి ప్రేమను పంచుతారు. అమ్మానాన్న ప్రేమ మొత్తం తనదే అనే భావనలో వారు పెరుగుతారు. అకస్మాత్తుగా తనకు, తల్లిదండ్రులకు మధ్య వచ్చిన మరొకరిని ప్రేమించలేరు. అలాకాకుండా రెండోసారి గర్భందాల్చినప్పుడు మొదటి సంతానాన్ని తల్లి మానసికంగా ముందుగానే సిద్ధం చేయాలి. త్వరలో తమ్ముడు లేదా చెల్లి పుడతారనీ, ప్రేమగా చూసుకోవాలనీ చెప్పాలి. తమ కుటుంబంలోకి రాబోతున్న పాపాయిని అందరం ప్రేమించాలనే అవగాహన కలిగించాలి. అయితే అప్పుడే పుట్టిన పాపాయిని తల్లి అపురూపంగా చూసుకోవడం, తనదనుకున్న ఆ ఒడిలో మరొకరుండటం మొదటి బిడ్డ తేలికగా తీసుకోవడం కష్టం. తన మనసునిండా అసూయ, కోపం, బాధ నిండుతాయి. ఒంటరితనానికి గురవుతారు. ఆ సమయంలోనే జాగ్రత్తగా ఆ పసి మనసుని సమన్వయం చేయాలి. బుజ్జాయిని జాగ్రత్తగా చూసుకోవాలనే అవగాహన కలిగించాలి.

**పంచుకోవడం..**

తల్లిదండ్రులు ఇద్దరినీ సమానంగా చూడాలి. అలాకాకుండా చిన్నవాళ్లను దగ్గరకు తీసుకొని పెద్దపిల్లలపై కోపాన్ని ప్రదర్శించకూడదు. ఇలా చేస్తే వారి మనసులో ఎదుటివారిపై ద్వేషం పెరిగే ప్రమాదం ఉంది. తమ బొమ్మలు, వస్తువులు, కథల పుస్తకాలను వారితో పంచుకోవడానికి ఇష్టపడరు. రెండో సంతానం పుట్టడం వల్లే తనకు చెందాల్సినవన్నీ అవతల వారికీ చేరుతున్నాయనే ఆలోచన పెద్దవాళ్లలో మొదలవుతుంది. తల్లిదండ్రులు ఇద్దరినీ దగ్గరకు తీసుకోవడం, సమానంగా బొమ్మలు కొనివ్వడం, ప్రేమగా కథలు చెప్పడం, ఒకరితో మరొకరిని పోల్చకుండా మాట్లాడటం వంటివన్నీ తోబుట్టువుల మధ్య ప్రేమను చిగురించేలా చేస్తాయి.

# కండిషనర్ ఇలా కూడా!

కొన్ని ఉత్పత్తులు గడువు దాటితే ఏం చేయాలో తెలియదు. దీంతో చెత్తబుట్ట పాలు చేస్తాం. అలాంటి వాటిల్లో కండిషనర్ ఒకటి. కానీ దీన్ని ఎన్నో రకాలుగా తిరిగి ఉపయోగించుకోవచ్చని తెలుసా? పొడిబారిన పాదాలు, పగుళ్లా? రాత్రిపూట ఈ కండిషనర్ రాసి మృదువుగా మర్దనా చేయండి. తడి ఆరాక సాక్సులు వేసుకొని పడుకొంటే సరి. ఓ వారం ఇలా చేస్తే పాదాల చర్మాన్ని మృదువుగా మార్చడమే కాదు.. పగుళ్లూ తగ్గుతాయి. దీన్ని చేతివేళ్ల సంరక్షణకీ ఉపయోగించొచ్చు. వేళ్లు అందంగా కనిపించడానికి క్యుటికల్స్, గోళ్లు తొలగిస్తుంటాం కదా! దానికి 5 నిమిషాల ముందు కండిషనర్ పట్టించి, మృదువుగా మర్దనా చేయండి. తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసి మానిక్యూర్ చేసుకుంటే సరి. పని తేలిక అవుతుంది. బిగుతుగా అయిన గాజులు, ఉంగరాలను తీయడానికి సబ్బు నురగను ఉపయోగిస్తాం కదా! పాత కండిషనర్‌ని వాడినా పని తేలిక అవుతుంది. గట్టిగా మారిన గడియలు, సరిగా పనిచేయని జిప్‌లకి దీన్ని రాయండి. తిరిగి గాడిలో పడతాయి. కళ తప్పిన చెప్పులు, బూట్లను ఈ కండిషనర్‌లో ముంచిన వస్త్రంతో తుడిచి చూడండి. తిరిగి మెరవడమే కాదు.. త్వరగా లెదర్ పాడవదు కూడా. దీంతో స్టవ్, ట్యాపులు, సింకు వంటివీ శుభ్రం చేయొచ్చు. పిల్లల పెయింట్ బ్రష్‌లు ఒక్కోసారి గట్టి పడి



పనికిరాకుండా పోతాయి. వాటిని ఈ కండిషనర్ కలిపిన గోరువెచ్చని నీటిలో నానబెట్టి చూడండి. తిరిగి ఎంచక్కా వాడుకోవచ్చు.

# పేను కొరుకు సమస్యకు వెల్లుల్లి



కొంత మంది మహిళల్లో పోషకాహార లోపం, కాలుష్యం కారణంగా జుట్టు పల్చబడుతుంది. కొందరిలో పేను కొరుకు సమస్య ఉంటుంది. వీటికి ఇంట్లో దొరికే పదార్థాలతోనే చెక్ చెప్పొచ్చు అంటున్నారు నిపుణులు...బంగాళదుంప, వెల్లుల్లి... పేను కొరికి, జుట్టు పలుచపడిన చోట బంగాళాదుంప, వెల్లుల్లి రసం మిశ్రమాన్ని దూదితో రుద్దాలి. చివరిగా కాఫీపొడి, నిమ్మరసం కలిపిన మిశ్రమాన్ని రాసి ఆరాక కడిగేయాలి. ఇలా వారానికి నాలుగు సార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

ఒత్తైన జుట్టు కోసం...ఒక కప్పు ఆలివ్ లేదా కొబ్బరి నూనెలో పది వెల్లుల్లి రెబ్బలు బరకగా దంచి వేయాలి. దీనిని ఐదునిమిషాలు మరిగించి చల్లారిన తర్వాత తలకు పట్టించాలి. రెండు గంటల తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా వారానికోసారి చేస్తే కురులు నల్లగా ఒత్తుగా పెరుగుతాయి. వెల్లుల్లిలో ఉండే బి1, బి2, యాంటీ ఆక్సిడెంట్లు ఒత్తిడిని తగ్గిస్తాయి.చుండ్రు నివారణకు... రెండు ఉల్లిపాయలు, నాలుగు వెల్లుల్లి రెబ్బలు, ఒక స్పూన్ మెంతులను మిక్సీ పట్టాలి. దాన్ని కప్పు కొబ్బరి నూనెలో వేసి ఐదు నిమిషాలు స్టౌ పై పెట్టి మరిగించాలి. చుండ్రు నివారణకు, పొడవైన కురుల కోసం దీనిని వారానికి రెండుసార్లు రాస్తే సరి.

## బాధిత కుటుంబానికి పరామర్శ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 4/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మండలంలోని మీ సన్ పల్లి గ్రామానికి చెందిన బోండ్ల రామ య్య మాజీ సొసైటీ చైర్మన్ బోండ్ల సాయిలు తండ్రి మృతిచెందిన విషయంతెలుసుకొని మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాం రెడ్డిమాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల స త్యనారాయణ ఆయనఇంటికి వెళ్లి కుటుం బ సభ్యులనుపరామర్శించి భౌతికకాయా నికి పూలమాలవేసినివాళులర్పించితమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు వీరితోపా టుపరామర్శించిన వారిలోఎల్లారెడ్డి నియో జకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజర్ ఖాద్రిమీసన్ పల్లి గ్రామఅధ్యక్షుడున గేష్ గ్రామయూత్ అధ్యక్షుడుఅనిల్ మాజీ జడ్పీటీసీ సామేల్ తిమ్మారెడ్డి మాజీ సర్పం చ్ శ్రీనివాస్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి మాజీఎంపీటీసీ షేకావత్ అలీ సంతో ష్ ఈశ్వర్ గౌడ్ లింగం తదితరులున్నారు

## తల్లాడ మండలలో ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ తల్లాడ 4 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలో తుమ్మల అభిమానుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి , స్వీట్లు పంచారు . ఈ కార్యక్రమంలో తుమ్ముల అభిమానులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కటిక కిరణ్ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి యూత్ మండల ఉపాధ్యక్షుడు వారాల అజయ్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు గుజ్జర్లపూడి చింటూ, గౌడ్ సంఘం జిల్లా నాయకులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గోపి గౌడ్,తదితరులు పాల్గొన్నారు .

## నూతన కమిటీ కి ఘన సన్మానం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 4 (అక్షరంన్యూస్)

వైరా వైద్య విధాన పరిషత్, ప్రాధమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, నూతనంగా ఎన్నికైన టిఎన్ జిఓ, ఎస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ ని కార్యదర్శి కొణిదేని శ్రీనివాస్ ని వైద్య విధాన పరిషత్ డిసిహెచ్ రాజశేఖర్ గౌడ్,పిహెచ్సి వైద్యాధికారి శ్రీమతి టి. ఉదయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్ జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరు శ్రీకాంత్ గారు జిల్లా కార్యవర్గ సభ్యులు కరణ్ సింగ్ వైద్య విధాన పరిషత్ డాక్టర్ బాలు , వైరా యూనిట్ అధ్యక్షులు టి.ప్రవీణ్ , కార్యదర్శి డి.అనంతరాములు, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం..







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 4 (అక్షరంన్యూస్ (

వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో వైరా గర్ల్స్ హై స్కూల్ నందు 10వ తరగతి విద్యార్థినులకు 70 మందికి లయన్ మిట్టపల్లి నాగేశ్వరరావు అరుణ దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని అల్పాహారం అందించారు అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాల గర్ల్స్ హై స్కూల్ నందు పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు క్రమం తప్పకుండా లయన్స్ క్లబ్ ద్వారా అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కోశాధికారి మరికంటి రాంగోపాల్ స్కూల్ హెడ్ మాస్టర్ సిహెచ్ వి మల్లీశ్వరి టీచర్స్ గాయత్రి సరళ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం డిసిఎంఎస్ ద్వారా 4.13 లక్షల క్వింటాళ్ళ ధాన్యం కొనుగోళ్ళు..

**రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల..**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4 ( అక్షరంన్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ( డిసిఎంఎస్) ద్వారా 2024-2025 వానాకాలం వరి ధాన్యం 4.13 లక్షల క్వింటాళ్ళకి గాను 116.49 కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మంలోని డిసిఎంఎస్ కార్యాలయంలో మంగళవారం కొత్వాల ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించారు. ఖమ్మం జిల్లాలోని 29 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 3.18 లక్షల క్వింటాళ్ళకు గాను 89.71 కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. భద్రాద్రి జిల్లాలోని 11 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 94,960 క్వింటాళ్ళకు గాను 26.78 కోట్లు ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఈ సీజన్‌లో మొత్తం సన్న, దొడ్డు రకాల వరి ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలులి తీసుకున్నామన్నారు. లిభద్రాద్రి జిల్లాలో ఈ సీజన్ నుండే ధాన్యం కొనుగోళ్ళు చేశామని, రాబోయే సీజన్‌లో కొనుగోలు కేంద్రాలను మరింత విస్తరిస్తామని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తో పాటు డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ కె సందీప్ పాల్గొన్నారు.

## పాల్వంచలో ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ వార్షిక పూజలు..

**పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల...**



భద్రాద్రి కొత్తగూడెం/ పాల్వంచ ఫిబ్రవరి/ 4 (అక్షరంన్యూస్)

పాల్వంచ మండలం పరిధి లక్ష్మీదేవిపల్లి లోని శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం 11 వ వార్షికోత్సవ పూజలను ఘనంగా నిర్వహించారు. దేవాలయం అర్చకులు బ్రహ్మశ్రీ పెద్దోజు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం పతాకావిష్కరణ, ఉత్సవమూర్తులకు అభిషేకాలు, మహాగణపతి పూజ, మండపారాధన, మూలమంత్రాలతో హెూమము, ఉత్సవమూర్తుల పల్లకీసేవ, మహానైవేద్యం వంటి పూజలు నిర్వహించారు. సుమారు 500 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నూతన కమిటీని సన్మానించిన కొత్వాల ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన దేవాలయ నూతన కమిటీని కొత్వాల అభినందించారు. శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయం ధర్మకర్త కాపర్తి వెంకటాచారి, అధ్యక్షులు నాంపల్లి వేణుగోపాలాచారి, ప్రధాన కార్యదర్శి మోతుకూరి రవీంద్రాచారి, కోశాధికారి జుజ్జురి ప్రభాకరాచారి, మొగులోజు సీతారామాచారి, చింతోజు బ్రహ్మనాథ్, మోతుకూరి రవీంద్రాచారి, ఎం. సీతారామాచారి, కాసర్ల రామారావు, డి. వెంకటాచారి, ఎస్ తిరుమలాచారి, సిహెచ్ బ్రహ్మరావు, మసనం శ్రీనివాసరావు, శ్రీపాద సత్యనారాయణ, పి మధు, బి తిరుపత్, ఎం బాబు, జోగేశ్వరాచారి, జె మోహనకృష్ణ, ఎస్ పద్మ, ఎస్ లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు దారా చిరంజీవి, వాసుమల్ల సుందర్ రావు, గంధం నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల్లో మధ్యాహ్నభోజన కార్మికులు

- మెనూప్రకారంభోజనం పెట్టలేమని ధర్నా
- ఆర్ డి ఓ కు వినతి పత్రం అందజేత





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 4/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని అధికారులు త మపై ఒత్తిడిచేస్తున్నారని మధ్యాహ్న భోజ నపథకంకార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు మంగళవారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపు నూరు చక్రపాణి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ఆ ర్ డిఓ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమెనూ ప్ర కారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలంటే ఒక విద్యార్థికి 25 రూపా యలు ఖర్చవుతుందని తెలిపారు కోడిగు డ్డుకు ప్రభుత్వం ఐదురూపాయల చొప్పున అందిస్తుందని మార్కెట్ లో కోడిగుడ్డుధర7 రూపాయలు ఉంది కాబట్టికోడిగుడ్డు కూడా పెట్టలేని పరిస్థితి నెలకొందని అధికారులు ఈ విషయాన్ని గ్రహించి కోడిగుడ్లతో సహా నిత్యవసర వస్తువులను వంట గ్యాస్ ను ప్రభుత్వమే అందజేసి తమ సమస్యను ప రిష్కరించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోమండలఅధ్యక్షురాలు సోఫి యాకార్యదర్శి సాయిలు మంజుల భవాని రాజేశ్వరి హుస్సేన్ బీ లలిత తదితరులు పాల్గొన్నారు

## తల్లాడ లో ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)

తల్లాడ పంచాయితీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యువజన రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కటింగ్ చేసి యుగంధర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు నేనున్నానని అండగా భరోసా కల్పించిన వ్యక్తి అని తండ్రి చూపిన బాటని ఎంచుకొని తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన కార్యక్రమాలకి దగ్గర ఉండి చూసుకుంటూ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందిస్తున్నారని చెప్పడం జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యువతరం కాంగ్రెస్ పార్టీలో తుమ్మల యుగంధర్ కి ఎంతో మంచి పేరు ఉందని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, అభిమాన కార్యకర్తల పాల్గొన్నారు.

## ప్రతి యాదవునికి రెండు లక్షల నగదు బదిలీ ఇవ్వాలి..

**తెలంగాణ యాదవమహాసభ డిమాండ్**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4 (అక్షరంన్యూస్)

కూసుమంచి: ప్రభుత్వంయాదవులకు ఇవ్వాల్సిన గొర్రెల పంపిణీ పథకం గొర్రెలకు బదులు 18 సంవత్సరాల నిండిన ప్రతి యాదవులకి రెండు లక్షలు నగదు బదిలీ చేస్తామని ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించి నేటికీ అమలు చేయడంలో ఎలాంటి ప్రయత్నాలు చేయట్లేదని, వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రతి యాదవునికి రెండు లక్షల నగదు బదిలీ చేసి ప్రభుత్వ హామీను నిలబెట్టుకోవాలని తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు,ఖమ్మం డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్,జిల్లా కార్యదర్శి,వైరా మార్కెట్ మాజీ చైర్మెన్ గుమ్మా రోశయ్య డిమాండ్ చేశారు. పాలేరు అంబేద్కర్ ఫంక్షన్ హాల్లో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం దాసరి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ యాదవులకు 2 లక్షల నగదు బదిలీ పథకం ప్రారంభించడంతోపాటు, ఖమ్మం జిల్లాలో గొర్రెల సొసైటీ కి కేటాయించిన నాలుగున్నర ఎకరాల భూమిని వేరే అవసరాల కోసం కేటాయించడం సరైనది కాదని వెంటనే ఆ స్థలాన్ని గొర్రెల సొసైటీకే చెందే విధంగా జీవో జారీ చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేయాలని, కూసుమంచి మండల కేంద్రంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసేందుకు మంత్రిగారు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వైరా మార్కెట్ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్ జిల్లా కన్వీనర్ కోడి లింగయ్య యాదవ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి యాదవ్, జిల్లా కార్యదర్శి 30వ డివిజన్ కార్పొరేటర్ ముక్కల కమల యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులు జడ మల్లేష్ యాదవ్, కూసుమంచి మండల నాయకులు రాసాల శ్రీశైలం, ఎల్లావల కృష్ణయ్య,నూకల హుస్సేన్, నర్సిల్లగూడెం సర్పంచ్ జక్కుల వెంకటేశ్వర్లు, చెగోమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శ్రీనివాస్ యాదవ్, బక్కతట్ల ఉప్పయ్య,శ్రీరాముల రాము, లోడిగా లింగమల్లు, భారీ రమేష్ ఆడపు సతీష్, పెరుగు సైదు బాబు వీరస్వామి, కన్నెబోయిన నాగేశ్వరరావు, ఎర్రవైన సురేష్ నూకల శోభన్ బాబు, వీరబోయిన వీరస్వామి, మల్లెబోయిన లింగయ్య, గుంటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ దారి సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 04 / అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ నుంచి నేతాజీ నగర్ మీదుగా నిత్యం వందలాది మంది ప్రజలు వెళ్తున్న క్రమంలో పట్టాల గుండా వెళ్లే మార్గాన్ని మూసి వేయడంతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చొరవతో దారి సమస్యకు పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. పలు ప్రైవేట్ కంపెనీలలో పని చేసుకోవడానికి వెళ్తున్న మార్గాన్ని రైల్వే అధికారులు పట్టాలపై నుంచి దాటుతూ వెళ్తున్న క్రమంలో రైళ్లు ఢీకొని అనేక మంది చనిపోయారని, దాన్ని దృష్టిలో పెట్టుకొని ఆకస్మాత్తుగా వెళ్తున్న మార్గాన్ని మూసివేయడంతో వారం రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ప్రజలు ఇదే విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రైల్వే అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించారు. ప్రజలకు వెళ్ళడానికి 3 ఫీట్ల దారి ఇవ్వడానికి రైల్వే అధికారులు ఒప్పుకున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఏఈ స్థానిక నాయకులు మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, కృష్ణ గౌడ్, రాజు, చిరంజీవి, బస్తీకి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

# ప్రముఖ ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ సంస్థకు ఐదుగురు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4( అక్షరంన్యూస్)

ప్రముఖ సాఫ్ట్వేర్ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ లిమిటెడు తమ కళాశాలకు చెందిన 5గురు విద్యార్థినులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత వారం హైదరాబాద్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్యాంపస్ పూల్ డ్రైవ్లో తమ విద్యార్థినులు అద్భుత ప్రతిభను కనబరచారని, జిల్లాలోని అత్యధికంగా 5గురు ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. అటానమస్ హోదాను సాధించిన అనంతరం తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించడం ద్వారా ఈ ఫలితాలు సాధించగలిగామని వారు తెలిపారు.

వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట ఆన్లైన్ టెస్ట్లో 9 మంది ఎంపిక అవ్వగా, చివరి హెచ్. ఆర్. రౌండ్లో 5 గురు అర్హత సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 6 నెలల పాటు శిక్షణలో భాగంగా 3.60 లక్షల రూపాయలు అందుకుంటారని, తదనంతరం 9 లక్షల పై చిలుకు వార్షిక ఆదాయం పొందుతారని వారు తెలిపారు.



50కు పైగా అభివృద్ధి చెందిన దేశాలలో విస్తరించిన సాఫ్ట్వేర్ సంస్థ ఇన్ఫోసిస్ లో తమ కళాశాల విద్యార్థినులు సిస్టమ్ ఇంజనీర్ గా ఎంపిక అవ్వడం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) వారి సహకారంతో నిర్వహించిన ఎంపికలలో జిల్లాలోనే అగ్రగామిగా నిలవడం పై టాస్క్ యాజమాన్యానికి ప్రత్యేక కృత్ఞతలు తెలియజేసారు. తదనంతర కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థినులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, డా" జె. రవీంద్రబాబు, డా" యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 6న జరిగే పాలేరు నియోజకవర్గ యాదవుల విస్తృత స్థాయి సమావేశమును జయప్రదం చేయండి ...

**ప్రచారం కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4( అక్షరంన్యూస్)

అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 6 వ తారీఖున ఎస్ ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్, కూసుమంచిలో పాలేరు నియోజకవర్గం స్థాయి యాదవులు, గొర్రెల పెంపకం దారుల సమావేశం జరుగుతుందని, యాదవుల,గొర్రెల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కొరకు జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, పిలుపునిచ్చారు.

ఈరోజు తిరుమలాయపాలెం, కూసుమంచి,నేలకొండపల్లి మండ లాలలో పాలేరు నియోజకవర్గ స్థాయి యాదవుల విస్తృత స్థాయి సమావేశము కొరకు కరపత్రాల ప్రచార కార్యక్రమం జరిగింది. అనంతరం అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం గడిచినప్పటికీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా



ఏ విధమైన హామీ నెరవేర్చలేదని , యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకమును అభివృద్ధి చేస్తామని

యాదవులకు అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకున్నారని, ఇలాంటి హామీలు ఇచ్చి, గత ప్రభుత్వం కూడా మోసం చేసిందని, మళ్లీ ఈ ప్రభుత్వం కూడా అలాగే చేస్తే తగిన విధంగా బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో యాదవులకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గొర్రెల పెంపకం దారులకు న్యాయం చేయాలని, చేయని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఐక్యంగా సమస్యలపై పోరాడి సాధించవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లె బోయిన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ లింగయ్య దొడ్డి సాంబయ్య కురుమ,మన్నె కృష్ణ చిలకల భూషయ్య, మెట్టెల నాగేశ్వరరావు, కనక బండి రమేష్ మేకల ప్రసాద్, దిడ్డి ప్రసాదు, మేకల సైదులు వల్లపు నాగయ్య, జక్కుల యాదగిరి, చెన్ను వెంకటరమణ, భారీ వీరభద్రం భారీ సురేష్, బాలినశ్రీశైలం ,పల్లెబోయిన శ్రీను, తెల్లబోయిన రమణ,మన్నె రాధాకృష్ణ మన్నె శ్రీను చిలకల ఎర్రయ్య, మేకల శ్రీను, మరియు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ కలిగించే "పదార్ధాలకు "దూరంగా ఉందాం..

**తల్లాడ లో ఆశా కార్యకర్తలకు క్యాన్సర్ జబ్బుపై ప్రత్యేక అవగాహన..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4/ తల్లాడ (అక్షరంన్యూస్)

మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ తరపున జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బాణో త్ కళావతి బాయ్, అదేశాల మేరకు మండల పరిధిలో పీహెచ్ సి తల్లాడ వైద్యులు డాక్టర్ ఐ. రత్న మనోహర్, పీహెచ్ సి లో ఆశ దే సందర్భంగా ఫిబ్రవరి 4న ప్రపంచక్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా పలు రకాల క్యాన్సర్ లు ఏ విధంగా సంక్రమిస్తాయి అనే విషయం మీద వర్క్ షాప్ (అవగాహన సదస్సు) నిర్వహించారు.

ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం నిరోధించాలని నూనెలో పదే,పదే మరిగించి, ఉడికించిన పదార్థాలు తినవద్దు అని పాస్ట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి



అని, ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ సంచులు బదులు క్లాత్ బ్యాగ్ లు వాడాలని, అదే విధంగా విపరీతమైన ప్లాస్టిక్ కవర్లు వాడి పారేయటం వలన ఎన్నో జంతువులు జబ్బులకు గురి అవుతూన్నాయి అని, ఆడ, మగ వారికీ వ్యాపించే పలు రకాలు క్యాన్సర్ లు ప్రారంబ%శీ%లోనే గుర్తించి చికిత్స పొందాలి అని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాస్కర్, సూపర్వైజర్లు పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, ఝాన్సీ, రాజశ్రీ, పల్లె దావకాన వైద్యులు,ఎఎన్ఎమ్ లు, వివిధ గ్రామాల్లో పని చేసే ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి ఆకతాయిల ఆగడాలను అరికట్టాలని నార్సింగి పోలీసులను కోరిన కాంగ్రెస్ నాయకులు

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 04 / అక్షరం న్యూస్ :




రోజు రోజుకు పెరుగుతున్న గంజాయి ఆకతాయిల ఆగడాలను అరికట్టాలని మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ జితేందర్ అన్నారు. అలకపూర్ టౌన్షిప్ లో జరిగిన చైన్ స్నాచింగఖ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పెట్రోలింగ్ పెంచాలని నార్సింగి ఇన్ స్పెక్టర్ హరికృష్ణారెడ్డిని కోరారు. ఈ మేరకు మణికొండ మున్సిపల్ పరిధిలో గల రాయదుర్గం, నార్సింగి పోలీసు ఉన్నతాధికారులను ఇవాళ మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ తరపున కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల నివారణలో అన్ని పార్టీల యువత ముందుకు రావాలని, కాలనీ అసోసియేషన్స్ తో మమేకమై పోలీసు వారికీ ఎప్పటికపుడు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, యూత్ ప్రెసిడెంట్ సతీష్, మైనారిటీ ప్రెసిడెంట్ హాజీ, ముఖ్య నాయకులు పురుషోత్తం, రమేష్, శ్రవణ్, అఖిల్, శరత్, మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై రాజకీయ నాయకులతో సమావేశం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )పిబ్రవరి 04: త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకలతో మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ఓటర్ల వివరాలతో పాటు పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన అం శాలపై చర్చించారు. సమావేశంలో ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులు, ఎంపివో వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ రమేష్, మండలకాంగ్రెస్ అద్యక్షుడు కోళ్ల రవిగౌడ్, బీజేపీ మండల అధ్యకుడు పుప్పాల వేణుకుమార్. టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రాంచం ద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిడిగొండలో కిసాన్ మేళా

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 04: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం - యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో మండలంలోని నిడిగొండ గ్రామంలో బుధవారం ఉదయం 10 గంటలకు కిసాన్ మేళా వ్యవసాయ ప్రదర్శన ఉంటుందని ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ బి.అనిల్ కుమార్ తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో హాజరై ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మరుగుజ్జు పూర్ణకంటి ప్రవీణ్ కు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి వైరా/ 4 (అక్షరంన్యూస్)

మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామం నివాసి మరుగుజ్జు పూర్ణకంటి ప్రవీణ్ కు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన పూర్ణకంటి ప్రవీణ్ పూర్తి అంగవైకల్యంతో పుట్టడం వలన ఏ పని చేసుకోలేని స్థితిలో ఉన్నాడు. ప్రవీణ్ తండ్రి చనిపోయాడు, తల్లి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటువంటి దయనీయ స్థితిలో ఆర్థికంగా ఇబ్బంది పడుతూ మార్పు స్వచ్ఛంద సంస్థను సంప్రదించగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత పూర్ణకంటి ప్రవిణ్ ఇంటికి వెళ్ళి 5000/- అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అవసరమైన వారికి చేతనైన సహాయం చేస్తున్నామని, చిన్న సహాయం కూడా ఆపదలో ఉన్నవారికి చాలా ఉపయోగ పడుతుందని, మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి వికలాంగులకు చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపగంటి రాంబాబు, పూర్ణకంటి పద్మ, పూర్ణకంటి కావ్య, పూర్ణకంటి లోకేష్, మంద కౌసల్య, పాపగంటి వాసు, బల్లేపోగు ధనలక్ష్మి, గుజ్జా పూర్ణ, చర్చి ఫాదర్ పూర్ణకంటి ఏసు దాసు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు టెలివిజన్ ఈసీ మెంబర్గా లక్ష్మి శ్రీ



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 04 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ నుంచి నార్సింగ్ మార్కెట్ డైరెక్టర్గా ఎన్నికైన లక్ష్మిశ్రీ కి మరో సారి టీవీ ఇండస్ట్రీలో అవకాశం దక్కింది. ఆర్టిస్ట్ అసోసియేషన్ తెలుగు టెలివిజన్ ఎలక్షన్స్లో ఈసీ మెంబెర్ గా ఎంపికయ్యారు. ఈ మేరకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శాలువాతో సత్కరించారు. మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, గుడిమల్కాపురి చైర్మన్ మల్లేష్, సాగర్ గౌడ్, అఖిల్, కాంగ్రెస్ లీడర్స్ జితేంద్ర, కిరణ్, ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ డైరెక్టర్ గా పదవి రావడానికి టీవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ లో పదవి రావడానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రామకృష్ణారెడ్డి, తలారి మల్లేష్ సహకారమేనని లక్ష్మిశ్రీ తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 04: కేంద్రంలో ముచ్చటగా మూడవ సారి అధికారం చేపట్టిన బీజేపి ప్రభుత్వం2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ను హర్షిస్తూ మండల కేంద్రంలో బీజేపీ నా కులు మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, మంద వెంకటేషం యాదవ్. వాసుదేవ రెడ్డి, బోళ్ల అఖిల్, చెవ్వ రాజు, ధరావత్ కిషన్. ఆకుల రాంచ%శీ% ద్రం. సుధాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడోదయం

## కుష్బూకు గాయం



ప్రముఖ సీనియర్ నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ తాజాగా గాయాలపాలైంది. ఆమె చేతికి కట్టుతో ఉన్న ఫోటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఫోటోని షేర్ చేసిన క్షణాల్లోనే, ఏమైందంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఖుష్బూ తన చేతికి గాయం అయిందన్న విషయాన్ని స్వయంగా సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా వెల్లడించింది. అయితే ఆ పోస్టులో గాయం ఎలా అయ్యింది? ఎప్పుడు జరిగింది? అసలేం జరిగింది? అనే విషయాన్ని మాత్రం ఆమె వెల్లడించకపోవడంతో అభిమానులు టెన్షన్ పడుతున్నారు. కానీ అదే పోస్ట్ లో ఫోటోతో పాటు “అనుకోని గాయాలు మన ప్రయాణాన్ని ఆపాలని చూస్తాయి. కానీ మనం మాత్రం ఆగిపోవద్దు... చిరునవ్వుతో ముందుకు సాగాలి” అంటూ పాజిటివ్ గా రాసుకొచ్చింది. ఖుష్బూ చేసిన ఆ పోస్టులో ఆమె చేతికి కట్టు కట్టి ఉన్నట్టుగా కనిపిస్తోంది. అయితే ఇంతటి గాయమైనప్పటికీ ఖుష్బూ ఏమాత్రం టెన్షన్ పడకుండా, చెదరని చిరునవ్వుతో ధైర్యంగా కనిపిస్తుండడం విశేషం. అయితే ఆమెకు ఈ గాయం ఎలా అయింది ? అన్న విషయం మాత్రం ఇంకా సస్పెన్స్ గా మారింది.

## ఆటగాళ్లు చాలా కాలం నుంచి కలిసి క్రికెట్ ఆడుతున్నారు

- సవాళ్లను అధిగమించడానికి టీమిండియా సిద్ధంగా ఉంది
- ఫలితాలు అనుకూలంగా మారితే పరిస్థితులు మారుతాయి
- డ్రెస్సింగ్ రూమ్ రూమర్స్‌పై గంభీర్ కీలక వ్యాఖ్యలు



బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో టీమ్?ఇండియా డ్రెస్సింగ్ రూమ్?లో ఉద్రిక్త వాతావరణం నెలకొందని గతంలో వార్తలు వచ్చాయి. సెలక్షన్ కమిటీ, కెప్టెన్ రోహిత్ శర్మతో హెచ్ కోచ్ గంభీర్?కు విభేదాలు వచ్చినట్లు ఊహాగానాలు వెలువడ్డాయి. బోర్డర్- గావస్కర్ ట్రోఫీని టీమ్ ఇండియా ఓడిపోవడం వల్ల ఈ వార్తలకు మరింత బలం చేకూరినట్లైంది. అయితే ఇంగ్లాండ్?తో జరిగిన ఐదో టీ20లో టీమ్ ఇండియా గెలిచిన అనంతరం గంభీర్ ఈ విషయల గురించి క్లారిటీ ఇచ్చారు. “టీమ్?ఇండియా ఆటగాళ్లు చాలా కాలం నుంచి కలిసి క్రికెట్ ఆడుతున్నారు. నెల క్రితం టీమ్?ఇండియా గురించి రెండు పుకార్లు వచ్చాయి. భారత క్రికెట్ అంటే అదే. పరిస్థితులు బాగాలేనప్పుడు డ్రెస్సింగ్ రూమ్?లో జరిగే చాలా విషయాలు బయటకు వస్తాయి. ఫలితాలు అనుకూలంగా మారితే పరిస్థితులు మారుతాయి.” అని గంభీర్ వ్యాఖ్యానించాడు. హై-రిస్క్, హై -రివార్డ్ విధానాన్ని అనుసరించి టీ20 మ్యాచ్ ల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి తమ జట్టు సిద్ధంగా ఉందని టీమ్?ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడించాడు. ప్రస్తుతం టీ20 ఫార్మాట్ లో క్రమం తప్పకుండా 250-260 రన్స్ సాధించడమే తమ లక్ష్యమని తెలిపాడు.

ఈ ఆటలో తాము ఓడిపోతామని భయపడకూడదని అనుకుంటున్నామని పేర్కొన్నాడు. “మేం హై-రిస్క్, హై -రివార్డ్ క్రికెట్ ఆడాలనుకుంటున్నాం. మా టీమ్ లోని ప్లేయర్లు దీన్ని బాగా ఒంటపట్టించుకున్నారు. మేం క్రమం తప్పకుండా 250-260 రన్స్ చేయాలని భావిస్తున్నాము. అలా చేసే ప్రయత్నంలో మా జట్టు కొన్నిసార్లు 120-130 స్కోర్లకే ఆలౌట్ అయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. టీ20 క్రికెట్ అంటే ఇదే. మనం అలాంటి హై-రిస్క్ క్రికెట్ ఆడకపోతే పెద్ద టోర్నీల్లో విజయాలు దక్కవు. “ అని హెడ్ కోచ్ గంభీర్ వ్యాఖ్యానించాడు. మరోవైపు టీమ్?ఇండియా సరైన మార్గంలోనే ఉందని తాను అనుకుంటున్నానట్లు గంభీర్ తెలిపాడు. మెగా టోర్నీల్లోనూ ఇలాంటి నిర్భయమైన ఆటను కొనసాగించాలని అభిప్రాయపడ్డాడు. ఏదైనా కోల్పోతామని అస్సలు భయపడకూడదని వ్యాఖ్యానించాడు. అలాగే ఐదో టీ20 సెంచరీ బాదిన అభిషేక్ శర్మపై గౌతమ్ గంభీర్ ప్రసంసలు కురిపించాడు.

## భారత ఆటగాళ్లు ప్రతి వ్యూహంతో దాడి చేయాలి

**భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్.**




ఇటీవల ఇంగ్లాండ్ తో జరిగిన టీ20 సిరీస్ ను 4-1తో టీమిండియా గెలిచిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ ను విశ్లేషించిన భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్.. తనదైన శైలిలో వివరణ ఇచ్చాడు. భారత బ్యాటింగ్ ఆర్డర్లో కొన్ని తప్పులు దొర్లాయని వాటిని సరి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నాడు. ముఖ్యంగా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, ఓపెనర్ సంజూ శాంసన్ పదే పదే విఫలం కావడంపై ఆందోళన వ్యక్తం చేశాడు. వీరిద్దరూ ఈ టోర్నీలో ఘోరంగా విఫలమయ్యారు. సంజూ కేవలం 51 పరుగులు మాత్రమే చేయగా, సూర్య కుమారు యాదవ్ 28 రన్స్ బాదాడు. ప్రత్యర్థులు వీరి వీక్నెస్ కనిపెట్టి ఔట్ చేస్తున్నారని, దీని నుంచి వీరు బయటపడాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించాడు. ఈ సిరీస్ లో శాంసన్ ను షార్ట్ బాల్ ద్వారా, సూర్యను లెగ్ స్టంప్ పై పికప్ షాట్ ద్వారా ఇంగ్లీష్ బౌలర్లు ఔట్ చేశారు. పదే పదే ఒకే తరహాలో ఔట్ అవుతూ అభిమానులకు కూడా చిరాకు తెచ్చారు. ఈ నేపథ్యంలో దీనిపై అశ్విన్ స్పందించాడు. ప్రత్యర్థులు కవ్వించే బంతులు విసురుతున్నప్పుడు, కాస్త సంయమనం పాటించాల్సిన అవసరం ఉందన్నాడు. అలాగే వాళ్లు మైండ్ గేమ్ ఆడుతున్నప్పుడు, మన బ్యాటర్లు కూడా ప్రతి వ్యూహంతో దాడి చేయాలని సూచించాడు. ఈ సిరీస్ లో ఈ ఇద్దరు బ్యాటర్లను చూసినప్పుడు తనకు రజనీ కాంత్ సినిమా గుర్తుకు వచ్చిందని సరదాగా వ్యాఖ్యానించాడు. తమిళ సినిమా తల్లు మల్లు అనే సినిమాలో హీరో వ్యవహరించిన మాదరిగానే వీళ్లు కూడా క్రికెట్ ఆడారని సరదాగా వ్యాఖ్యానించాడు. ఏదేమైనా ఇన్నాళ్లుగా పుల్ షాట్, పికప్ షాట్.. సంజూ, సూర్యల బలంగా ఉండేదని, దీనిని ఇప్పుడు బలహీనగా మార్చారని ఇంగ్లీష్ బౌలర్లని ప్రశంసించాడు. షార్ట్ బాల్ ను ఎదుర్కొనేందుకు సంజూ కఠినమైన ప్రాక్టీస్ చేశాడని అశ్విన్ చెప్పుకొచ్చాడు. తనకున్న సమాచారం ప్రకారం తను ప్లాస్టిక్ బంతితో ఆడటం, స్టాన్స్ మార్చుకుని మరీ సిద్ధమయ్యాడని, అయినా ఫలితం దక్కలేదని పేర్కొన్నాడు. ఏదేమైనా వీళ్లు ఈ వైఫల్యాల బాట నుంచి బయటకు రావాల్సిన అవసరం ఉండేదని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఇద్దరి ఆటగాళ్లపై సోషల్ మీడియాలో భారత అభిమానులు జోకులు పేలుస్తున్నారు. భారత్ సిరీస్ గెలిచింది కాబట్టి సరిపోయిందని లేకపోతే వీరిద్దరి ప్లేస్ పై సందేహాలు వచ్చేవని ఫైరయ్యారు. చెత్త ఆటతీరుతో ఆరంభంలోనే వికెట్లు చేజార్చుకుంటున్నారని విమర్శించారు. ముఖ్యంగా గతేడాది కెప్టెన్ గా ఎంపికయ్యాక సూర్య.. ఒక గొప్ప ఇన్నింగ్స్ కూడా ఆడలేక పోయాడని, యువ ఆటగాళ్లు కష్టపడి కప్పులు సాధిస్తుంటే, తను కెప్టెన్ గా దాన్ని ఆస్వాదిస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు ఈ ఇద్దరు ఆటగాళ్లు కేవలం టీ20లకే పరిమితమవడంతో మళ్లీ వచ్చే అంతర్జాతీయ మ్యాచ్ ఆగస్టులో జరుగనుంది. బంగ్లాదేశ్ గడ్డపై భారత్ టీ20 సిరీస్ ఆడనుంది. అప్పటికల్లా బాగా ప్రాక్టీస్ చేసి గాడిలోకి రావాలని కోరుకుంటున్నారు.

## గుకేశ్ పై 2-1తో టై బ్రేక్ లో ప్రజ్ఞానంద విజయం

**టాటా స్టీల్ చెస్ మాస్టర్ టోర్నీ ప్రజ్ఞానంద కైవసం**




ప్రతిష్టాత్మక టాటా స్టీల్ చెస్ మాస్టర్ టోర్నీని ప్రజ్ఞానంద కైవసం చేసుకున్నాడు. తాజాగా జరిగిన పోటీలో ప్రపంచ చాంపియన్ గుకేశ్ పై 2-1తో టై బ్రేక్ లో విజయం సాధించాడు. దీంతో విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఈ టోర్నీ గెలిచిన భారతీయునిగా రికార్డుల్లోకి ఎక్కాడు. ఇటీవలే ప్రపంచ చాంపియన్షిప్ గెలిచిన గుకేశ్.. ఈ టోర్నీలో మాత్రం సత్తా చాటలేకపోయాడు. నిజానికి లీగ్ దశ ముగిసేసరికి ఇరువురు 8.5 పాయింట్లతో టాప్ ప్లేస్ లో నిలిచారు. దీంతో ఇరువురి మధ్య బై బ్రేక్ అనివార్యమైంది. అంతకుముందు తమ చివరి గేమ్ అయిన 13వ గేమ్ లో ప్రజ్ఞానంద, గుకేశ్ ఓడిపోయారు. తెలుగు ప్లేయర్ అర్జున్ ఎరిగైసి చేతిలో గుకేశ్, జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్ చేతిలో ప్రజ్ఞానంద పరాజయం పాలయ్యారు. ప్రజ్ఞానంద, గుకేశ్ టాప్ లో ఉండటంతో ఇరువురి మధ్య విజేతను తేల్చడానికి టై బ్రేక్ ను నిర్వహించారు. ఇక టైబ్రేక్ లో ఇరువురు ప్లేయర్లు సర్వశక్తులు ఒడ్డి పోరాడారు. అయితే చకచకా పావులు కదిపిన ప్రజ్ఞానంద తొలి గేమ్ ను కైవసం చేసుకున్నాడు. ఇక రెండో గేమ్ లో తేరుకున్న గుకేశ్.. కీలకదశలో సత్తా చాటి మ్యాచ్ ను సమం చేశాడు. మ్యాచ్ ను నిర్ణయించే మూడో గేమ్ లో కీలకదశలో గుకేశ్ తడబడటంతో ప్రజ్ఞానందకు విజయం ఖాయమైంది. దీంతో తొలిసారి ఈ టైటిల్ ను ప్రజ్ఞానంద గెలిచాడు. గతంలో 2003, 2004, 2006లో మూడుసార్లు ఆనంద్ ఈ టోర్నీని గెలిచాడు. అంతకుముందు హూగేవెన్స్ టోర్నీని కూడా 1989, 1998లో ఆనంద్ గెలిచాడు. మ్యాచ్ గెలిచాక ప్రజ్ఞానంద ఆనందం వ్యక్తం చేశాడు. 13వ గేమ్ లో విన్సెంట్ పై స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శించలేకపోయానని పేర్కొన్నాడు. అయితే గుకేశ్ ను ఓడించి, తనకు టై బ్రేక్ లో అవకాశం కల్పించిన తెలుగు ప్లేయర్ అర్జున్ కు ఈ సందర్భంగా ప్రజ్ఞానంద థాంక్స్ చెప్పాడు. ఎట్టకేలకు ఈ టోర్నీని గెలుపొందడం సంతోషంగా ఉందని 19 ఏళ్ల ప్రజ్ఞానంద పేర్కొన్నాడు. నిజానికి ఈ టోర్నీని గెలవాలని బలంగా భావించానని, అయితే ఈక్రమంలో ఒత్తిడికి గురికాలేదని చెప్పుకొచ్చాడు. ఇక చెస్ మాస్టర్స్ టోర్నీలో ఓడిపోవడంతో గుకేశ్ భావోద్వేగానికి గురయ్యాడు. చిన్నపిల్లాడిలా కన్నీళ్లు పెట్టుకున్నాడు. తాజాగా ఈ వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. నిజానికి ఈ టోర్నీలో వరుసగా రెండో సారి టై బ్రేకర్ లో ఓడిపోయాడు. గతేడాది చైనాకు చెందిన వీ యీ తో టాప్ ప్లేస్ లో నిలవడంతో ఇద్దరి మధ్య టైబ్రేకర్ నిర్వహించారు. అందులో కూడా గుకేశ్ పరాజయం పాలయ్యాడు. ఇటీవలే ప్రపంచ చెస్ చాంపియన్షిప్ గెలుచుకుని టాక్ ఆఫ్ ద టౌన్ గా మారిన గుకేశ్ కు ఈ టోర్నీ మాత్రం అందని ద్రాక్ష పుల్లన అన్న చందంగా మారింది.

## విరాట్ వికెట్‌ను అలా తీయమని బస్సు డ్రైవర్ సలహా ఇచ్చారు

**రైల్వేస్ ప్లేయర్ హిమాన్షు సంఘ్వాన్**

గత కొంతకాలంగా పేలవ ఫామ్?తో కొనసాగుతోన్న టీమ్ఇండియా స్టార్? క్రికెటర్ విరాట్ కోహ్లీ మునపటిలా మారేందుకు రంజీ బాట పట్టాడు. దేశవాళీ టోర్నీల్లో జోరు అందుకునేందుకు సుమారు 12 ఏళ్ల తర్వాత బరిలోకి దిగాడు. అయితే తాజాగా రైల్వేస్‌తో జరిగిన మ్యాచ్‌లో దిల్లీ జట్టు ఇన్నింగ్స్ తేడాతో ఘన విజయాన్ని ఖాతాలో వేసుకుంది. అయితే ఒకే ఒక్క ఇన్నింగ్స్ ఆడిన కోహ్లీ మాత్రం ఆరు పరుగులకే ఔటయ్యాడు. రైల్వేస్ యంగ్? బౌలర్ హిమాన్షు సంఘ్వాన్ చేతిలో క్లీన్‌బౌల్డ్ అయ్యి పెవిలియన్ బాట పట్టాడు. ఇలా కోహ్లీ వికెట్ తీయడం వల్ల రైల్వేస్? ప్లేయర్? హిమాన్షు సంఘ్వాన్ ఒక్కసారిగా పాపులరైపోయాడు. తను అతడ్ని ఔట్? చేసిన తీరు గురించి క్రీడాభిమానులు నెట్టింట తెగ మాట్లాడుకుంటున్నారు. అయితే, విరాట్? వికెట్?ను ఎలా తీయాలన్న విషయాన్ని తమ జట్టు బస్సు డ్రైవర్ వివరించారని పేర్కొన్నాడు. అతడు 5వ స్టంప్‌లైన్‌లో బౌలింగ్ చేయాలని సూచించినట్లు పేర్కొన్నాడు. అయితే బస్సు డ్రైవర్ ఇలా చెప్పడం చూసి తను ఒక్కసారిగా షాకయ్యారని కోహ్లీ బలహీనతలపైనే కాకుండా తన బలాలపై దృష్టిపెట్టి బౌలింగ్ చేసినట్లు హిమాన్షు వివరించాడు. కోహ్లీ కొంతకాలంగా ఆఫ్‌సైడ్ ఆవల పడిన బంతులను ఆడటంలో ఇబ్బంది పడుతున్నాడనే విషయం తెలిసిందే. “ఈ మ్యాచ్‌కు ముందు దిల్లీ జట్టులో విరాట్? కోహ్లీ, రిషభ్ పంత్ ఆడుతున్నారని మాకు చెప్పారు. అయితే ఈ మ్యాచ్?లో పంత్ ఆడలేదు. అంతేకాకుండా మ్యాచ్? లైవ్? టెలికాస్ట్ అవుతోందని కూడా ఆ టైమ్?లో మాకు తెలీదు. తర్వాతనే మాకు అసలు విషయం తెలిసింది. రైల్వేస్ పేస్ టీమ్? బాధ్యతలు నేను తీసుకున్నాను. క్రమశిక్షణతో బౌలింగ్ చేయాలని మాకు కోచ్‌లు ఎప్పుడో సూచించారు. ఇక కోహ్లీ వికెట్?ను నేనే తీస్తానని టీమ్?లోని ప్రతిఒక్కరూ చెప్పారు. అయితే మా బస్సు డ్రైవర్ కూడా కోహ్లీకి నాలుగు లేదా ఐదో స్టంప్ లైన్‌లోనే బౌలింగ్ చేయాలని సూచించాడు. కానీ, నాపై నాకు పూర్తి నమ్మకం ఉంది. అవతలి వాళ్ల బలహీనతలపైన కాకుండా నా బలంపై నేను ఫోకస్? చేయాలనుకున్నాను. అలాగే బౌలింగ్ చేసి మరీ కోహ్లీని ఔట్ చేశాను” అని సంఘ్వాన్ పేర్కొన్నాడు. “ నేను విరాట్?ను ఔట్ చేయడానికి స్పెషల్?గా ఏం ప్లాన్ చేయలేదు. ఇన్నింగ్స్ అయిపోయిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్తున్న టైమ్?లో కోహ్లీని కలిపి మాట్లాడాను. ఆయన నన్ను బాగా బౌలింగ్ చేశావని కోహ్లీ అభినందించారు. లంచ్ బ్రేక్‌లో ఫొటోలు దిగుతానని చెప్పాను. అందుకే తనను ఔట్ చేసిన బంతి తీసుకొని మరీ దిల్లీ డ్రెస్సింగ్ రూమ్‌లో కోహ్లీతో ఫొటో దిగాను” అని హిమాన్షు కోహ్లీ ఔట్? గురించి చెప్పుకొచ్చాడు.

## 9000 పరుగులు పూర్తి చేసిన ఆండ్రీ రస్సెల్

ప్రస్తుతం, టెస్ట్, వన్డేల కంటే ఎక్కువ టీ20 క్రికెట్ జరుగుతోంది. చాలా మంది అభిమానులు కూడా ఈ ఫార్మాట్ చూడటానికి ఇష్టపడుతున్నారు. అందుకే ఇప్పుడు చాలా దేశాలలో ప్రైవేట్ టీ20 టోర్నమెంట్లు జరుగుతున్నాయి. టీ20 క్రికెట్‌లో ఒకదాని తర్వాత ఒకటి భారీ రికార్డులు నమోదవడానికి ఇది కూడా ఒక పెద్ద కారణం. ఇటీవల కేకేఆర్ స్టార్ ఆటగాడు ఆండ్రీ రస్సెల్ తన పేరు మీద ఒక భారీ రికార్డును నమోదు చేసుకున్నాడు. నిజానికి, టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా రస్సెల్ నిలిచాడు. దుబాయ్‌లో జరుగుతున్న అంతర్జాతీయ టీ20 లీగ్‌లోని 27వ మ్యాచ్‌లో ఆడుతున్నప్పుడు అతను ఈ ఘనతను సాధించాడు. టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9 వేల పరుగులు పూర్తి చేసిన వారిలో ఆండ్రీ రస్సెల్ ముందంజలో ఉన్నాడు. ఈ మైలురాయిని సాధించడానికి ఈ తుఫాన్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 5321 బంతులను ఎదుర్కొన్నాడు. రస్సెల్ ఇప్పటివరకు ఆడిన 538 టీ20 మ్యాచ్‌ల్లో 26 కంటే ఎక్కువ సగటుతో 9008 పరుగులు చేశాడు. ఇందులో అతను 2 సెంచరీలు, 21 అర్ధ సెంచరీలు చేశాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మన్ గ్లెన్ మాక్స్‌వెల్ రెండవ స్థానంలో ఉన్నాడు. మాక్స్వెల్ టీ20 ఫార్మాట్‌లో అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచాడు. అతను ప్రపంచవ్యాప్తంగా వివిధ టీ20 లీగ్‌లలో నిరంతరం ఆడుతున్నాడు.


# చిత్రోదయం

## రెండు సినిమాల నటనతోనే యమ క్రేజీ



ప్రస్తుతం ఈ క్రేజీ హీరోయిన్ పేరు టాలీవుడ్‌లో బాగా వినిపిస్తోంది. అలాగనీ ఈ ముద్దుగుమ్మ పెద్దగా సినిమాల్లో నటించలేదు. ఇప్పటివరకు కేవలం రెండంటే రెండు సినిమాల్లో హీరోయిన్ గా యాక్ట్ చేసింది. అందులో ఒకటి యావరేజ్ కాగా మరొకటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ మూవీ. దీంతో ఈ అమ్మడికి సినిమా అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మరో తెలుగు సినిమాలో ఈ అందాల తారకు అవకాశం దక్కించి. క సినిమాతో బ్లాక్ బస్టర్ కొట్టిన కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం కే ర్యాంప్ లో ఈ ముద్దుగుమ్మకు కథానాయికగా అవకాశం లభించింది. దీంతో ఈ బ్యూటీ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్లలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకుంటోన్న ఆమె మరెవరో కాదు యుక్తి తరేజా. నాగ శౌర్య నటించిన రంగబలి మూవీతో తెలుగు సినిమాకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ మార్కో సినిమాతో పాన్ ఇండియా ఫేమస్ అయ్యింది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఇప్పుడు కిరణ్ అబ్బవరం సినిమాలోనూ కథానాయికగా అవకాశం దక్కించుకుంది. దీంతో పాటు ఓ కన్నడ సినిమాలోనూ ఈ ముద్దుగుమ్మకు హీరోయిన్ గా ఛాన్స్ దొరికింది. హరియాణాలోని ఓ మధ్య తరగతి కుటుంబంలో పుట్టింది యుక్తి తరేజా. చిన్న వయసులోనే మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. 2017లో ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ అందాల పోటీల్లో విజేతగా నిలిచింది. డిగ్రీ ఆఖరి సంవత్సరంలో ఎమ్ టీవీ సూపర్ మోడల్ కాంటెస్ట్ లో పాల్గొనే అవకాశం దక్కించుకుంది యుక్తి. ఎలాగైనా ఈ ప్రతిష్ఠాత్మక టైటిల్ గెలవాలనుకున్న ఈ ముద్దుగుమ్మ డిగ్రీ పరీక్షలు ఎగ్గొట్టి కాంపిటీషన్ లో పాల్గొంది. విజేతగా నిలవకపోయినా నాలుగో స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమాల్లోకి రాక ముందు పలు టీవీషోస్, రియాలిటీ షోస్, మ్యూజిక్ వీడియోల్లో నటించింది యుక్తి తరేజా. ఆ తర్వాత రంగబలి తో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. మార్కో సినిమాతో పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు తెచ్చుకుంది. ఇక సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మకు ఓ రేంజ్ లో ఫాలోయింగ్ ఉంది. తను షేర్ చేసే గ్లామర్ ఫొటోస్, వీడియోలకు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తుంటుంది.

## పెళ్లి పీటలెక్కనున్న పార్వతి నాయర్



మలయాళ ప్రముఖ హీరోయిన్ పార్వతి నాయర్ త్వరలోనే పెళ్లిపీటలెక్కనుంది. ఓ వ్యాపార వేత్తతో కలిసి ఆమె ఏడడుగులు నడవనుంది. చెన్నైకి చెందిన వ్యాపారవేత్త ఆశ్రిత్ అశోక్ తో ప్రేమలో ఉన్న ఆమె త్వరలోనే ఏడడుగులు వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. అంతే కాదు తమ నిశ్చితార్థం జరిగినట్లు సోషల్ మీడియాలో ఫొటోలను కూడా షేర్ చేసింది. దీంతో కొద్ది క్షణాల్లోనే ఈ ఫొటోలు వైరల్ గా మారాయి. కుటుంబ సభ్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు పార్వతి నాయర్– అశోక్ లకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. 'మైసూర్ శాండల్' సోప్ బ్రాండ్ అంబాసిడర్‌గా పార్వతి నాయర్ పేరు మార్మోగిపోయింది. ఇప్పటి వరకు సుమారు 30కి పైగా చిత్రాల్లో నటించిందీ అందాల తార. తెలుగులో న్యాచురల్ స్టార్ నాని నటించిన జెండాపై కపిరాజు సినిమాలో పార్వతి నాయర్ పాత్రలో మెప్పించింది. గతేడాది విజయ్ నటించిన ది గోట్ చిత్రంలోనూ ఓ కీలక పాత్రలో మెరిసిందీ అందాల తార.

## ఐటెంసాంగ్‌లో శ్రియ



యంగ్ హీరోల దగ్గర నుంచి సీనియర్ హీరోల వరకు అందరి సరసన సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది వయ్యారి భామ శ్రియ. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా రాణించింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో స్టార్ హీరోలు కూడా ఈ అమ్మడి డేట్స్ కోసం ఎదురుచూసేవారు అప్పట్లో అంత బిజీగా గడిపింది శ్రియ. తెలుగులోనే కాదు తమిళ్ లోనూ సినిమాలు చేసి మెప్పించింది. నటనతో పాటు అందంలోనూ ఈ అమ్మడు అదరగొట్టింది. ఇక ఇప్పుడు నాలుగు పదుల వయసులోనూ శ్రియ తన అందాలతో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం శ్రియ సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అడపదడపా సినిమాల్లో నటిస్తుంది. మొన్నామధ్య ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో చిన్న రోల్ లో కనిపించింది. ఇక ఇప్పుడు భర్త కూతురితో సమయాన్ని గడుపుతుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. హాట్ హాట్ ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ చిన్నది. ఇక ఇప్పుడు అంతగా అవకాశాలు లేక ఫ్యామిలీతో విదేశాల్లో గడుపుతోంది. ఇదిలా ఉంటే శ్రియ ఫామ్‌లో ఉన్నప్పుడు హీరోయిన్ గా చేస్తూనే స్పెషల్ సాంగ్స్ లోనూ మెరిసింది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరోసారి శ్రియ స్పెషల్ సాంగ్ లో కనిపించనుంది. ఓ స్టార్ హీరో సినిమాలో ఐటెం సాంగ్ లో శ్రియ నటిస్తుందని తెలుస్తుంది. ఆ హీరో ఎవరో కాదు తమిళ్ టాప్ హీరో సూర్య. సూర్య ప్రస్తుతం కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రెట్రో అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతుంది. ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ లో శ్రియ నటిస్తుందని తెలుస్తుంది. ప్రేమికుల రోజు సందర్భంగా ఫిబ్రవరి 14న విడుదల చేయనున్నారని తెలుస్తుంది. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది. సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్ లో విడుదల కానుంది. మే నెలలో ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## వరుస సినిమాలతో ప్రభాస్ బిజీ



రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేసి బిజీగా ఉన్నాడు. రీసెంట్ డేస్ లో వరుస హిట్స్ తో దూసుకుపోతున్నాడు. దాదాపు ఆరేళ్ళ తర్వాత సలార్ సినిమాతో సూపర్ హిట్ ఆ అందుకున్నాడు ప్రభాస్. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ సినిమా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కింది. ఈ సినిమాలో మరో హీరోగా మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటించాడు. ఈ సినిమా తర్వాత ప్రభాస్ కల్కి సినిమాతో మరో హిట్ అందుకున్నాడు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన కల్కి సినిమా ఏకంగా వెయ్యికోట్లకు పైగా వసూల్ చేసింది. ఇక ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైనప్ చేశారు. ఇక ప్రభాస్ లైనప్ చేసిన సినిమాల్లో సలార్ 2, కల్కి 2, రాజా సాబ్, ఫౌజీ, స్పిరిట్ సినిమాలను లైనప్ చేశారు. ఇదిలా ఉంటే ప్రభాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సెలబ్రెటీలందరూ ప్రభాస్ ను తెగ పొగిడేస్తుంటారు. ప్రభాస్ మంచితనం గురించి.. ప్రభాస్ పంపించే ఫుడ్ గురించి ఎప్పుడు మాట్లాడుతూ ఉంటారు. తాజాగా నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రభాస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ ప్రభాస్ పై ప్రశంసలు కురిపించారు. అలాగే పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ.. ప్రభాస్ చాలా మంచి వ్యక్తి. అతనికి చిన్న చిన్న ఆనందాలు ఎక్కువ ఇష్టం. స్టార్ డమ్ గురించి అస్సలు పట్టించుకోడు. సోషల్ మీడియాకు చాలా దూరంగా ఉంటాడు. ఇన్ స్టాగ్రామ్ లో ప్రభాస్ అకౌంట్ నుంచి షేర్ అయ్యే పోస్ట్ లు కూడా ప్రభాస్ షేర్ చేసేవి కాదు. ఈ మాట చెప్పి మీ అందరినీ నిరాశ పరిచినందుకు క్షమించండి అని అన్నారు పృథ్వీరాజ్. ప్రభాస్ ఎక్కువగా ఫామ్‌హౌస్‌లో సంతోషంగా ఉంటాడు. ఎక్కడైనా మొబైల్ పనిచేయని ప్రాంతానికి వెళ్దాం అని ఎప్పుడూ అడుగుతుంటాడు. అంత పెద్ద స్టార్ అయ్యుండి చిన్న చిన్న ఆనందాలను ఇష్టపడటం చూస్తుంటే ఆశ్చర్యంగా అనిపిస్తుంది అని అన్నారు. అలాగే సలార్ 2 త్వరలోనే ఈ సినిమా రానుందని అన్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వస్తున్న లూసిఫర్2: ఎంపురాన్ కూడా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుందని అన్నారు.

## దూసుకుపోతున్న మినాక్షిచౌదరి





ఇండస్ట్రీలో చాలా మంది ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోయారు. కొంతమంది స్టార్ డమ్ కోసం ప్రయత్నిస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో దూసుకుపోతున్నారు. కొంతమంది కొన్ని సినిమాలతోనే కనిపించకుండా పోయారు. ఇక మరికొంతమంది వరుస సినిమాలు చేస్తున్నారు. అయితే చాలా మంది భామలు వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ అదృష్టం కలిసి రాక హిట్స్ అందుకోలేకపోతున్నారు. మరికొంతమంది మాత్రం హిట్స్ తో దూసుకుపోతున్నారు. పై ఫొటోలో కనిపిస్తున్న బ్యూటీ 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది. అంతే కాదు ఆ సినిమాలు 850 కోట్ల కలెక్షన్స్ రాబట్టాయి ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇప్పుడు స్టార్ హీరోలు కూడా ఆమె డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.? ఆమె ఎవరో కాదు ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కడ చూసినా ఆమె పేరే వినిపిస్తుంది. ఆ భామ ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ మీనాక్షి చౌదరి. మీనాక్షి చౌదరి ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ.. బిజీగా మారింది. అక్కినేని హీరో సుశాంత్ హీరోగా నటించిన ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది మీనాక్షి చౌదరి. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. రవితేజ హీరోగా నటించిన ఖిలాడి సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది. ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తుంది ఈ అమ్మడు. తమిళ్ లో రీసెంట్ గా విజయ్ గోట్ సినిమాలో నటించింది. తెలుగులో వరుస హిట్స్ అందుకుంది. 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది ఈ చిన్నది. గత నాలుగు నెలల్లో మూడు హిట్స్ అందుకుంది ఈ చిన్నది. విజయ్ హీరోగా వెంకట్ ప్రభు దర్శకత్వం వహించిన ఈసినిమా 450 కోట్లకు వసూల్ చేసింది. ఈ సినిమాలో మీనాక్షి హీరోయిన్ గా చేసింది. మీనాక్షి హిట్ లిస్ట్‌లో చేరిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. బాక్సాఫీస్ దగ్గర రూ.100 కోట్ల వరకు రాబట్టింది. సంక్రాంతి కానుకగా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది మీనాక్షి సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ సినిమా ఏకంగా రూ. 300కోట్లకు పైగా వసూల్ చేసింది. ఇలా గత నాలుగు నెలల్లో మూడు హిట్స్ అందుకుంది ఈ చిన్నది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609